ప్రజాశక్తి

సోమవారం 27 నవంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

యుటిఎఫ్ భవనాన్ని ప్రారంభిస్తున్న బూచేపల్లి, వితపు

యుటిఎఫ్‌కు ఎల్లప్పుడూ సహకరిస్తాం

జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

5లో

మాట్లాడుతున్న సయ్యద్ హనీఫ్

గాజాపై యుద్ధానికి స్వస్తి పలకాలి

ఆవాజ్ జిల్లా నాయకులు సయ్యద్ హనీఫ్

8లో

తెలంగాణా ఎన్నికల తర్వాతే.?

- వైసిపిలో సిట్టింగ్‌లకు టిక్కెట్లపై అప్పుడే నిర్ణయం.!
- ఇప్పటికీ ఎవరికనేదీ స్పష్టత లేని వైనం...
- ఎస్సీ స్థానాల మార్పుపై తర్జనభర్జన
- అభ్యర్థులను ఖరారు చేసుకున్న టిడిపి..
- జనసేనకు ఒకటి ఇచ్చే యోచన

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వైసిపిలో సిట్టింగుల్లో ఎంత మందికి తిరిగి టిక్కెట్లు ఇవ్వాలి? నివేదికల ఆధారంగా ఎవరిని మార్చాలి? సామాజిక సమతుల్యతకు ఎలాంటి మార్పులు చేయాలి? కొత్తవారికి ఏ మేరకు ప్రాధాన్యత ఇవ్వాలి? అనే అంశాలపై తెలంగాణా ఎన్నికల ఫలితాల తర్వాతే నిర్ణ యం తీసుకోవాలనే ఆలోచనలో పాలకపక్షం కనిపిస్తోంది. ఇప్పుడు ఇదే ప్రధాన చర్చగా మారింది. అక్కడ రాజకీయ మార్పులపైనే ఇక్కడ రాజకీయాలు ఆధారపడ్డాయనే విశ్లేషణ లూ వినిపిస్తున్నాయి. అక్కడ రాజకీయవేడి ఎలా ఉందో అంచనాలూ వేస్తున్నారు.

అక్కడ తిరిగి బిఆర్ఎస్ వస్తే ఇక్కడా తమకు అనుకూలంగా ఉంటుందనే అంచనాల్లో వైసిపి ఉంది. అక్కడ కాంగ్రెసు వస్తే తమకు అనుకూలంగా ఉంటుందనే విశ్లేషణల్లో తెలుగుదేశం కనిపిస్తోంది. ఏదేమైనా అక్కడ ఎన్నికల ఫలితాలు ఇక్కడ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపేలా కనిపిస్తున్నాయి. మార్పు ఎలా ఉంటుందనే దానిపై ఉత్కంఠగానే చర్చలు సాగుతున్నాయి. ఇదే అంశంపై వైసిపి టిక్కెట్ల వ్యవహారం కూడా ముడిపడింది. తెలంగాణాలో సిట్టింగులకు తిరిగి టిక్కెట్లు ఇచ్చారు. అక్కడ బిఆర్ఎస్ ఈ ప్రయోగాన్ని చేసింది. దాని ఫలితం ఎలా ఉంటుందో చూడాలి. ఎన్నికల వరకూ ఆగాల్సిందే. అక్కడ కేసీఆర్ ప్రయోగం ఫలిస్తే అదే తరహాలో వెళ్లాలనే ఆలోచనలో వైసిపి ఉన్నట్లు చెబుతోంది. తెలుగు రాష్ట్రాలు రెండూ రాజకీయంగా ముడిపడి ఉన్నాయి. అక్కడ ఫలితాలతోనే ఇక్కడ టిక్కెట్ల వ్యవహారాన్ని ముడిపెట్టి చర్చలు నడుపుతున్నారు. తెలుగుదేశం పార్టీ ఇప్పటికే అభ్యర్థులపై స్పష్టత ఇచ్చింది. జిల్లాలో ఏడు స్థానాల్లో పోటీ చేయనున్నారు. ఒక స్థానం జనసేనకు ఇచ్చే యోచనలో ఉన్నారు. ఇక వైసిపి సిట్టింగుల్లోనూ తెలంగాణా తర్వాతే మన భవితవ్యం తేలుతుందనే చర్చ నడుస్తోంది. అక్కడ ఫలితాలు రాగానే ఇక్కడ సిఎం జగన్ ఏదో ఒక నిర్ణయం తీసుకుంటారంటున్నారు. అప్పటివరకూ వేచిచూడక తప్పదంటున్నారు. అయితే తెలంగాణాతో ముడిపెట్టి ఇక్కడ నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితిలో జగన్ ప్రభుత్వ పనితీరు ఉందా? అనే చర్చలు కూడా సాగుతున్నాయి. ఒక వైపు సంక్షేమ ఎజెండాపై పెద్దఎత్తున ప్రచారం సాగిస్తున్నారు. సాధికారిక యాత్రలు చేపడుతున్నారు. ఓటు బ్యాంకు దృష్టితోనే వైసిపి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఎన్ని విమర్శలు వచ్చినా అభివృద్ధి ఎజెండాపై దృష్టి పెట్టలేదు. కీలకమైన వెలుగొండను పక్కన పెట్టారు. ఇప్పుడు దానికి వేల కోట్లు కేటాయించి ప్రారంభించినా కొత్తగా వచ్చేదేమీ లేదనే ఆలోచనలో వైసిపి అధిష్టానం ఉంది. ఎందుకంటే పశ్చిమాన ఇప్పటికే వైసిపికి బలం ఉందనే అంచనాల్లో ఉన్నారు. తిరిగి ఆ స్థానాలన్నీ దక్కుతాయనే ధీమాలో ఉన్నారు. అందుకే దాన్ని పక్కనబెట్టారనే చర్చ ఉంది. జిల్లా కేంద్రంలో బాలినేని ▶ 2లో

లారీని ఢీకొని
ట్రావెల్స్ బస్సు బోల్తా

- ఇద్దరికి తీవ్రగాయాలు
- 15 మందికి స్వల్పగాయాలు
- ప్రాణాపాయం లేదన్న కలెక్టర్

బోల్తా పడ్డ ట్రావెల్స్ బస్సు

ప్రజాశక్తి-టంగుటూరు, ఒంగోలు కలెక్టరేట్

ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సు బోల్తా కొట్టడంతో 17 మంది గాయపడిన ఘటన ఆదివారం వేకువజామున టంగుటూరు మండలంలోని సూరారెడ్డిపాలెం జాతీయరహదారిపై ఐఓసీఎల్ కంపెనీ సమీపంలో జరిగింది. టంగుటూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. లక్కీ ట్రావెల్స్‌కు చెందిన ఎపి01టి 1234 నెంబర్ గల ప్రైవేటు ట్రావెల్స్ బస్సు తిరుపతి నుండి షిరిడీకి వెళుతోంది. బస్సు సూరారెడ్డిపాలెం ఇండియన్ ఆయిల్ కంపెనీ వద్దకు రాగానే డ్రైవర్ నిద్రమత్తులో ముందు వెళ్తున్న కంటైనర్ లారీని ఢీ కొనడంతో ప్రమాదం జరిగింది. బస్సులో 37 మంది ప్రయాణిస్తుండగా వారిలో 17 మంది గాయపడగా.. వారిలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్సై షేక్ ఖాదర్ భాషా సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించి రహదారికి అడ్డంగా పడిపోయిన బస్సును ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పక్కకు తీయించారు. ప్రమాదంలో గాయపడిన వారిని ఒంగోలు జిజిహెచ్‌కు తరలించారు.

ఎలాంటి ప్రాణాపాయం లేదు

పెళ్ళూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో ప్రయాణీకులకు ఎలాంటి ప్రాణాపాయం లేదని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. బస్సు ప్రమాదంలో గాయపడి ఒంగోలు జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న ప్రయాణికులను కలెక్టర్ ఆదివారం ఉదయం పరామర్శించారు. ప్రయాణీకులతో మాట్లాడి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందిస్తున్న వైద్యంపై డాక్టర్లతో ఆయన మాట్లాడారు. అనంతరం ఈ ప్రమాదం జరిగిన తీరుపై మీడియాతో మాట్లాడుతూ తిరుచానూరు నుంచి 37 మంది ప్రయాణికులతో షిరిడీ వెళుతున్న లక్కీ ప్రైవేట్ ట్రావెల్ బస్సు శనివారం అర్ధరాత్రి 2:45 గంటలకు పెళ్లూరులోని పెట్రోల్ బంకు నుంచి రోడ్డు మీదకు వస్తున్న సమయంలో లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 15 నిమిషాలలోనే పోలీసులు, అంబులెన్సు ఘటనా స్థలానికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వైద్య బందం అప్పటికే ఆసుపత్రిలో సిద్ధంగా ఉండటంతో బాధితులకు సత్వర వైద్యం అందించినట్లు కలెక్టర్ చెప్పారు. 15 మందికి స్వల్ప గాయాలయ్యాయని, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయన్నారు. ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ట్రావెల్స్ బస్సు ఫిట్‌నెస్, ఇతర అంశాలపై విచారణ అనంతరం ఈ ప్రమాద బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు, ఒంగోలు డిఎస్‌పి నారాయణస్వామి రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.భగవాన్ నాయక్, ఆర్ఎంఒ డాక్టర్ తిరుమలరావు, ఒంగోలు తహశీల్దార్ పి.మురళి ఉన్నారు.

బాధితులను పరామర్శిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

సూర్యలంక తీరంలో భక్తుల సందడి

సాగరతీరాన కార్తీక శోభ

- పౌర్ణమి సందర్భంగా పోటెత్తిన జనం
- సోమవారం మరింత మంది వచ్చే అవకాశం
- పోలీసులతో పటిష్ట బందోబస్తు

సూర్యలంకలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్‌పి వకుల్‌జిందాల్

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా, బాపట్ల రూరల్

కార్తీకపౌర్ణమి సందర్భంగా బాపట్ల, సూర్యలంక తీరానికి ఆదివారం భక్తులు, పర్యాటకులు పోటెత్తారు. సోమవారం కూడా అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశారు. భక్తులు సముద్ర స్నానాలు ఆచరించడానికి జిల్లాలోని సూర్యలంక, వాడరేవు, రామాపురం ఇతర సముద్ర తీర ప్రాంతాలకు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ఆరుగురు సిఐలు, 26 మంది ఎస్ఐలు, 283 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. సముద్ర స్నానాలు ఆచరించడానికి వచ్చే భక్తులు సముద్రంలో ఎక్కువ లోతుకు వెళ్లకుండా సూచిక బోర్డులను, నిర్దిష్ట లోతులో కర్రలు పాతి వాటికి జెండాలను ఏర్పాటు చేశారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన చోటు చేసుకుంటే ప్రమాదానికి గురైన వ్యక్తులను రక్షించడానికి లైఫ్ జాకెట్స్, లైఫ్ బాయ్, రోప్స్ తో పోలీసులు, గజ ఈతగాళ్లను నియమించారు. సూర్యలంక ▶ 2లో

ప్రగడ కోటయ్య సేవలు మరువలేనివి

ప్రజశక్తి-చీరాల

ప్రజాబంధు ప్రగడ కోటయ్య సేవలు మరువలేనివి అని చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య అన్నారు.ఆదివారం ప్రజాబంధు ప్రగడ కోటయ్య వర్ధంతి సందర్భంగా స్థానిక వాడరేవు బస్టాండ్ సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేషమైన సేవలు అందించి చేనేత పరిశ్రమ మనుగడకు, వ్యవసాయ రంగానికి ఎనలేని కషి చేసి ప్రజలు మనస్సులో నిలచారు అన్నారు.ఆయన అడుగుజాడలో పయనించి వారి ఆశయాల సాధనకు కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజవల్లి శ్రీనివాసరావు, కొండ్రు రత్నబాబు, నరాల తిరుపతి రాయుడు, కర్పూరపు సుబ్బలక్ష్మి, కూరపాటి పూర్ణ, కుంచాల రామాంజనేయులు, తేలప్రోలు నాగేశ్వరరావు, ఉసురుపాటి సురేష్, లావేటి శ్రీనివాస్ తేజ, అలపన రమణమ్మ, గుంటి మల్లికార్జున, కూరపాటి వరలక్ష్మి, కర్పూరపు వెంకటేష్, కౌత్రపు జనార్ధనరావు, జంగిలి భాస్కర్, గోనబోయిన ఏడుకొండలు, పాకల పాండు, కఠారి వెంకటేశ్వర్లు, నున్న జ్యోతిమైరామ్, పాకల కష్ణ, ఎస్కే రజాక్ తదితరులూపాల్గొన్నారు.

చిరస్మరణీయుడు ప్రగడ కోటయ్య: ఎమ్మెల్యే కరణం బలరాం

చేనేతల అభ్యున్నతి కోసం అహర్నిశలు కషిచేసిన ప్రజా బంధు ప్రగడ కోటయ్య చిరస్మరణీయులని ఆయన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు.ఆదివారం ప్రజాబంధు ప్రగడ కోటయ్య 28వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రగడ కోటయ్య సేవలు ఎందరికో ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత,బీసీ కమిషన్ మెంబర్ అవ్వారు ముసలయ్య,చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు సల్లూరి అనిల్, జిల్లా కార్యదర్శి బండారు శివ పార్వతి, చుండూరు వాసు, దామర్ల శ్రీకృష్ణ, మునిసిపల్ కౌన్సిలర్, వార్డు ఇన్‌ఛార్జులు, నియోజకవర్గం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణా ఎన్నికల తర్వాతే.?

(మొదటిపేజీ తరువాయి)

ఇళ్ల పట్టాలకు నిధులు ఇవ్వలేదు. వాటిపైనా ఉత్కంఠ నెలకొంది. ఆయన కూడా పట్టాలు ఇచ్చాకే పోటీ చేస్తామని ప్రకటించారు. పేదల కోసం ఆయన చెప్పినట్లు పైకి కనిపించినా ఇదొక రకంగా అధినేత జగన్‌కు అల్టిమేటం ఇచ్చినట్లుగానే కనిపిస్తోంది. ఇవన్నీ ఒకెత్తయితే ఇక టిక్కెట్ల విషయంలో ఎవరికీ స్పష్టత లేకపోవడం వైసిపిలో ఉన్న పరిస్థితికి అద్దం పడుతోంది. కొందరికి ఇప్పటికే టిక్కెట్లు లేవనే సంకేతాలు కూడా ఇచ్చారు. సిట్టింగులకు టిక్కెట్లు ఇస్తే ఎంతమంది బయటపడతారో కూడా స్పష్టత లేదు. మెజార్టీ స్థానాల్లో పార్టీలో అంతర్గత విభేదాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో తరహా వివాదంతో ఎమ్మెల్యేలు ఇరుక్కుపోయారు. మార్పులు తథ్యమనే చర్చ కూడా ఉంది. ప్రస్తుతం ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికే సిట్టింగు స్థానం నుంచి తిరిగి పోటీపై స్పష్టత ఉంది. మిగతా స్థానాల్లో ఎక్కడా స్పష్టత లేదు. మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రాతినిధ్యం వహిస్తోన్న వైపాలెంలోనూ ఆయనకు టిక్కెట్టుపై స్పష్టత లేదు. ఎస్సీ స్థానాల్లో మూడు నియోజకవర్గాల్లోనూ మార్పులు దిశగా ఆలోచన చేస్తున్నారు. మంత్రి సురేష్‌ను కొండపి నుంచి, మరో మంత్రి మేరుగ నాగార్జునను సంతనూతలపాడు నుంచి పోటీ చేయించాలనే ఆలోచనలో ఉన్నారు. వైపాలెంలో కొత్త అభ్యర్థిని ఆలోచిస్తున్నారు. మంత్రి సురేష్ ఈ సారికి తన ఆరోగ్యరీత్యా వైపాలెంలోనే టిక్కెట్టు ఇవ్వాలని సిఎం జగన్‌ను అభ్యర్థించారు. దీనిపై సిఎం జగన్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మార్పులు జరిగిన చోట్ల టిక్కెట్లు కోల్పోయే సిట్టింగులకు, ఇన్‌ఛార్జిలకు ఎక్కడ ప్రాధాన్యత ఇస్తారనేదీ చూడాలి. కనిగిరి, మార్కాపురం స్థానాల్లో జరిగిన సాధికారిక సభల్లో అభ్యర్థులపై సూత్రప్రాయంగా నేతల ప్రసంగాల్లో తేటతెల్లమైంది. దీనిపైనా పార్టీలో మిశ్రమ చర్చ సాగుతోంది. జిల్లా పగ్గాలు అప్పగించినా తనకు తెలియకుండా కొన్ని నిర్ణయాలు జరుగుతున్నాయంటూ సీనియర్ నేత బాలినేని అసంతృప్తిగా ఉన్నారు. గిద్దలూరులో అన్నా రాంబాబుకు సామాజికవర్గ ప్రాధాన్యతల్లో తిరిగి టిక్కెట్టు ఇవ్వాల్సిన పరిస్థితి. ఆయన మార్పు అనివార్యమైతే అక్కడ వైశ్యుల కోటాలోనే తమకు అవకాశం కల్పించాలని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కోరుతున్నారు. ఆయన్ను అద్దంకి పంపించాలని అధిష్టానం ప్రతిపాదించింది. ఆయన అక్కడ పోటీకి సముఖంగా కనిపించడం లేదు. మార్కాపురంలో యువకుడైన నాగార్జునరెడ్డికి టిక్కెట్టుపై స్పష్టత కొంత వచ్చినా అక్కడ పార్టీలో సీనియర్ నేతలు అడ్డుపడుతున్నారు. పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి అసంతృప్తిగా ఉన్నారు. మరోవైపు ఎమ్మెల్యే కుటుంబంపై భూకుంభకోణాల ఆరోపణలు సవాలుగా మారాయి. కనిగిరిలో సిట్టింగు ఎమ్మెల్యే బుర్రాకు వ్యతిరేకంగా పార్టీలోని బలమైన సామాజికవర్గ నేతలు పావులు కదుపుతున్నారు. ఆయన బీసీ అనే అంశంపైనే ఆశలు పెట్టుకున్నారు. దర్శిలో మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి గట్టి ధీమాతో ఉండగా..సిట్టింగు ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ కూడా తీవ్ర యత్నాల్లోనే ఉన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు ఎక్కడనేదీ తేలాల్సి ఉంది. కొండపి నుంచీ ఇన్‌ఛార్జిగా ఉన్న వరికూటి అశోక్‌బాబూ టిక్కెట్టుపై గట్టి ఆశతో ఉన్నారు. ఏదేమైనా అందరి ఆశలు ఎలా ఉంటాయనేదీ తెలంగాణా ఎన్నికల ఫలితాల తర్వాతే తేలనుంది.

టెన్నికాయిట్ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ తాడివలస

ప్రజాశక్తి - చీరాల

ఆంధ్రప్రదేశ్ టెన్నికాయిట్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ సత్యనారాయణ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా ఒలంపిక్ అసోసియేషన్, బాపట్ల డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో బాపట్ల జిల్లా టెన్నికాయిట్ కమిటీ నూతన చైర్మన్‌గా డాక్టర్ తాడివలస దేవరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా నుంచి టెన్నికాయిట్ క్రీడాకారులను తీర్చిదిద్దటానికి కృషి చేస్తామని అన్నారు. నూతన కమిటీలో ప్రెసిడెంటుగా వై సాంబశివరావు సెక్రెటరీగా బి కొల్లయ్య, వైస్ ప్రెసిడెంట్‌గా బి శ్రీనివాసరావు, సిహెచ్ శ్రీనివాసరావు, ఏ అలేఖ్య, శిరీష, జాయింట్ సెక్రెటరీగా డివి ప్రసాద్, కోటేశ్వరమ్మ, వీరారెడ్డి, రత్నబాబు, నరేంద్ర,కమిటీ నెంబర్లుగా ప్రమీల, రవిరాజు, మస్తాన్, గంగాధర్, రవిచంద్ర, మహేష్‌బాబు, ప్రభాకర్, ఆంద్రియ, కోచ్‌గా పద్మ ఎన్నుకోబడ్డారని ఆయన తెలిపారు

ముళ్లచెట్లు తొలగింపు

ప్రజాశక్తి-చిన్నగంజాం

రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న ముళ్ళ చెట్లను ఆదివారం చిన్నగంజాం సర్పంచి రాయని ఆత్మరావ్ తొలగించారు. కడకుదురు రైల్వే గేటు ఆర్అండ్‌బి రోడ్డు గుండా చిన్నగంజాం వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున ముళ్ళ చెట్లు పెరిగాయి. వీటి వలన వాహనదారులకు ద్విచక్రధారులకు ముళ్ళు తగిలి ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఆర్అండ్‌బి అధికారులు పట్టించుకోవడంతో చిన్నగంజాం సర్పంచి రాయని ఆత్మారావు చొరవ తీసుకొని ఆదివారం ప్రోక్లైన్లతో ముళ్లకంపలను తొలగించారు. దీంతో రాకపోకలకు ఇక్కట్లు తొలగిపోయాయని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆళ్ల మస్తాన్రావు పాల్గొన్నారు.

చిల్ల చెట్లను తొలగింపు చర్యలు చేపట్టిన చిన్నగంజాం సర్పంచి రాయని ఆత్మారావు

అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న ఐద్వా మహిళలు

రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం: ఐద్వా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అనేక మతాలు, కులాలు, జాతులు, తెగలు కలిసి జీవిస్తున్న భారతదేశానికి లౌకిక రాజ్యాంగం అత్యంత అవసరమని, లౌకిక రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి తెలిపారు. స్థానిక చైతన్య నగర్‌లో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎస్‌డి షర్మిళ, పౌర సమాఖ్య నాయకులు దారా వెంకటేశ్వర్లు.. ఐద్వా నాయకులు పి సామ్రాజ్యం, డి నాగమణి, సిహెచ్ అనిత, వీ.రమాదేవి, పి నాగమణి, కె.సునీత, సిహెచ్ గురవమ్మ, పాల్గొన్నారు.

సాగరతీరాన కార్తీక శోభ

(మొదటిపేజీ తరువాయి)

సముద్రతీరంలో ముగ్గురు సిఐలు, 13 మంది ఎస్ఐ లతో కలిపి మొత్తం 130 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. వాడరేవు, రామాపురం బీచ్ లలో ముగ్గురు సిఐ లు, 10 మంది ఎస్.ఐ లతో కలిపి మొత్తం 115 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. సూర్యలంకలో భక్తుల కోసం జరుగుతున్న ఏర్పాట్లను బాపట్ల ఎంపీపీ హరిబాబు, బాపట్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గవినీ క్రిష్ణమూర్తి, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కొక్కిలిగడ్డ చెంచయ్య పర్యవేక్షించారు. కార్యక్రమంలో జమ్ములపాలెం సర్పంచ్ యెహొషువ, కె కొండలు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు (వేమూరు)

వేమూరు మండలం పోతుమర్రు, బేతేలు నగర్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గ్రేస్ ఫౌండేషన్ అధినేత షాలేము రాజ్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. లోక రక్షణార్థం యేసుక్రీస్తు మానవుని రూపంలో జన్మించాడని, ఆయన బోధనలు ప్రతి అనుసరణీయమని అన్నారు. తొలుత క్రిస్మస్ స్టార్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఏపీ ఇన్‌ఛార్జి యన్నం సురేష్, ఇమ్మానియేల్, సురేష్, వినయ్ ఆయా సంఘ పాస్టర్లు ఉన్నారు.

4న చేనేతల ధర్నా

ప్రజాశక్తి-భట్టిప్రోలు

చేనేత కార్మికులకు మజూరీ పెంపుదల చేయాలని ఇప్పటి వరకు చేసిన ఆందోళన ఫలించకపోవడంతో డిసెంబర్ 4వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు చేనేత కార్మిక సంఘం ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు మురుగుడు సత్యనారాయణ, గొట్టుముక్కల బాలాజీ, మర్రివాడ వెంకటరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చేనేత వస్త్రాలపై మజూరీని పెంపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొడాలి రామకోటేశ్వరరావు, బట్టు నాగ మల్లేశ్వర రావు, దొంతు శ్రీనివాసరావు, మోహన్‌రావు, ఆకురాతి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్స్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో వలపర్ల గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి 475 మంది హాజరు కాగా 215 మందికి శస్త్ర చికిత్సకు వైద్యులు రిఫర్ చేశారు. టీడీపి బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు తొండెపు ఆదినారాయణ మాట్లాడారు. మండల టీడీపి అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, నాయకులు కామేపల్లి హరిబాబు, బషీర్ గుంటి వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బారావు, రజాక్, గౌస్, సాగర్, జంజనం సాయి, శివరాత్రి శ్రీను, మణి, పెంటల శ్రీను, రవి, శరత్, చిరంజీవి, కోటేశ్వరరావు, సాంబయ్య, గౌస్ పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ పరీక్ష

ప్రజాశక్తి-అద్దంకి

శ్రీ ప్రకాశం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అద్దంకి మండల స్థాయి ఎన్ఎంఎంఎస్ మాదిరి పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మండలం నుంచి 126 మంది విద్యార్థులు హాజరయ్యారు.

స్థిరాస్తి రిజిష్టర్ డాక్యుమెంట్లు పోయినవి

మార్కాపురం పట్టణంలో నివాసం ఉంటున్న ఎన్.ప్రసన్నకుమారి భర్త: నాగేశ్వరరావు నకు చెందిన స్థిరాస్తి రిజిష్టర్ డాక్యుమెంట్లు 24/11/2023నపోయినవి. జిరాక్స్ కాపీలు తీయించుకునేందుకు ఆటోలో వస్తుండగా మార్కాపురం పట్టణంలోని ఎన్ఎస్ నగర్ వద్దకు రాగా ప్లాస్టిక్ కవర్ మార్గ మధ్యలో జారిపోయినది. అందులో రిజిష్టర్ డాక్యుమెంట్లు ఉన్నవి. డాక్యుమెంటు నెం: 8434/1998, డాక్యుమెంటు నెం: 7229/2001, డాక్యుమెంటు నెం: 2460/1998. ఎవరికైనా దొరికిన యెడల తమకు అందజేయగలరని మనవి.

ఎన్.ప్రసన్నకుమారి
సెల్: 9849556193.

బహిరంగ ప్రకటన

యావన్మందికి తెలియజేయునది ఏమనగా మామిడిపాక నవీన్ S/o హరిప్రసాద్ రావు అనునేను పర్చూరు కొట్లబజారు నందు గల 492/1A1B. 73.33 గజములు, పంచాయితీ అసెస్మెంట్ నెంబర్ 2499,13 వ వార్డులో గల దంతెల డాబాను మామిడి పాక రామారావు S/o చెంచుబాబు శెట్టి మరియు ఇతరులు చీరాల వాస్తవ్యుల నుండి కొనుగోలు చేయదలుచుకున్నాను. ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన వారం రోజులు లోగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

సదరు షెడ్యూలు ఆస్తికి హద్దులు

తూర్పు :- ఎమ్ హనూష గారి ఆస్తికి ఈ ఆస్తికి జాయింటు షరాకత్తు హద్దు.
దక్షణం :- మువ్వల అప్పారావు గారి ఇల్లు స్థలం హద్దు.
పడమర :- ఎమ్ సీతారామాంజనేయులు వగైరాల ఆస్తికి ఈ ఆస్తికి జాయింటు షరాకత్తు హద్దు.
ఉత్తరం:- పంచాయితీ బజారు హద్దు.

ఇట్లు
మామిడిపాక నవీన్
S/o హరిప్రసాద్ రావు,
10-51 కొట్ల బజార్,
పర్చూరు.

పబ్లిక్ నోటీసు

ప్రకాశం జిల్లా, కొండెపి మండలం అనకర్లపూడి గ్రామం, గుమ్మళ్ల లక్ష్మినారాయణగారి కుమారుడు గుమ్మళ్ల ఆంజనేయులు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింట్ తండ్రి గారైన గుమ్మళ్ల లక్ష్మీనారాయణ మరియు తల్లి గారైన సుబ్బమ్మ మరియు సోదరి అయిన గుమ్మళ్ల తిరుమల అనువారులు వారికీ వంశపారంపర్యంగా సంక్రమించబడి వారు నా క్లయింట్ పేరు మీద ఒక సెటిల్మెంట్ దస్తావేజును వ్రాయించి సింగరాయకొండ సబ్ రిజిస్టర్ వారి ఆఫీస్‌లో రిజిస్టర్ కాబడిన దస్తావేజునెంబర్ 6455/2023 ద్వారా నా క్లయింట్‌కి సంక్రమించబడి తదాది నా క్లయింట్ సంపూర్ణ హక్కు భుక్తములు కలిగి యున్నారని మరియు దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని **"కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్"** ఒంగోలువారి వద్ద తనఖా ఉంచి ఋణం తీసుకొనుచున్నారు. కావున ఎవరికైనను సదరు ఆస్థి గురించి గాని, హక్కుల గురించి గాని అభ్యన్తరాలు వున్నయెడల లిఖితపూర్వకంగా తగిన దస్తావేజులతో ఈ నోటీసు ప్రకటించిన **(ఏడు)** దినములలోపు, ఈ క్రింది సంతకం దారుని సంప్రదించగలరు. లేని యెడల ఎవ్వరికీ ఏవిధమైన అభ్యన్తరాలు గాని, హక్కులు గాని లేవని భావించి మా క్లయింట్ దిగువ షెడ్యూల్ ఆస్థి పై ఋణము తీసుకొనగలరు. గడువు తరువాత వచ్చు అభ్యన్తరాలును మా క్లయింట్ గాని రుణదాతను కానీ భద్ధపరచజాలవని యావన్మందికి తెలియజేయటమైనది.

షెడ్యూల్

ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, కొండపి రెవిన్యూ మం, అనకర్లపూడి గ్రామపంచాయతీ, డోర్‌నెంబర్ : 3-33 సర్వే నెంబర్ : 202 -1బి, అసెస్మెంట్ నెంబర్: 389, విస్తీర్ణం 180.625 చ.గ స్థలంకు హద్దులు, ఆర్.సి.సి. స్లాబ్ గృహమునకు హద్దులు **తూర్పు :** పంచాయతీ రోడ్ - 21.6 Fts, **పడమర :** గుమ్మళ్ల సుబ్బమ్మ గారి గృహస్థలం - 21 Fts, **ఉత్తరం :** గుమ్మళ్ల అంకమ్మ తండ్రి రామయ్య గారి స్థలం-76 Fts, **దక్షిణం:** 5 అడుగుల వెడల్పుగల దారి-76 Fts హద్దులలో విస్తీర్ణం 180.625 చ.గ స్థలంలో గృహనిర్మాణం 1140 చ.అడుగులు హద్దులకు సంబంధించి యావత్తు హక్కులతో సహా

శిఖాకొల్లి రమేష్, న్యాయవాది
A-బ్లాక్, 4th ఫ్లోర్, షాప్ No : 5(A), గుప్తస్ స్క్వేర్, 60 ఫీట్స్‌రోడ్, ఒంగోలు,ప్రకాశం డిస్ట్రిక్ట్. ఫోన్ No : 9949136259.

ఎల్లుపల్లె పంచాయతీ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

పంచాయతీ అభివృద్ధే ధ్యేయమంగా కృషి చేస్తున్న మండల పరిధిలోని ఎల్లుపల్లె గ్రామ సర్పంచి ఏరువ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి పథంలో తమ పంచాయతీ ముందున్నట్లు ఆయన తెలిపారు.ఎల్లుపల్లెలో జలజీవన్ పథకం ద్వారా రెండు విడతల్లో రూ. 18 లక్షల వ్యయంతో 225 గృహాలకు ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడో విడతగా రూ. 27లక్షల వ్యయంతో మిగిలిన గృహాలకు త్వరలో కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇదే పంచాయతీ పరిధిలోని వెంగల్‌రెడ్డిపల్లెలో రూ.20 లక్షలతో ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్లుపల్లె గ్రామంలో పంట పొలాలకు వెళ్లేందుకు ఎంపీ లాండ్స్ నిధుల ద్వారా గ్రావెల్ రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. కుమ్మరిచెట్టు నుంచి రేగడికుంట,రేగడికుంట నుంచి శీలయ్య కుంట, శీలయ్యకుంట నుంచి రాళ్లవాగు వరకు దాదాపు రెండు కిలోమీటర్ల పొడవునా రూ. 14.50 లక్షలతో గ్రావెలింగ్ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. అదేవిధంగా వెంగలరెడ్డి పల్లి నుంచి కొర్లకుంట వరకూ గ్రామపంచాయతీ నిధులతో మెటల్ రోడ్ నిర్మించినట్లు తెలిపారు. నాడు-నేడు పథకం ద్వారా వెంగళరెడ్డి పల్లెలో ప్రాథమిక పాఠశాలకు నూతన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గ్రంచాయతీ పరిధిలో విద్యుత్, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు ఆయన తెలిపారు. . పంచాయతీ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని సర్పంచి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

పొలాలు వెళ్లేందుకు నిర్మించిన రహదారి

ఇంటింటికీ ఏర్పాటు చేసిన కుళాయి

కారు అదుపు తప్పి డ్రైవర్ మృతి

ప్రజాశక్తి- అద్దంకి

మృతిచెందిన ఆంజనేయులు

కారు అదుపుతప్పి దూసుకెళ్లిన ఘటనలో డ్రైవర్ అక్కడిక్కడే మృతి చెందాడు. ఈఘటన మండల పరిధి లోని తిమ్మాయి పాలెం సమీపంలో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో బల్లికురవ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన తన్నీరు ఆంజనేయులు (30) మృతి చెందాడు. మృతుడు ముండ్లమూరు మండలం మారెళ్ల గ్రామంలోనున్న భార్య వద్దకు శనివారం రాత్రి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-సంతమాగులూరు

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తి అరెస్టు చేసి అతని వద్ద నుంచి 20 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలో రసూల్ అనే వ్యక్తి తన దుకాణంలో మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్ఐ శివకుమార్ తన సిబ్బందితో కలిసి కొమ్మాలపాడు వెళ్లి రసూల్ దుకాణంపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 20 మద్యం బాటిళ్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో డాక్టర్ ఉగ్ర పర్యటన

ప్రజాశక్తి - కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని గార్లపేట రోడ్డులో నింబోడు సమీపంలోనున్న జగనన్న కాలనీని టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మన ఊరు -మన ఉగ్ర కార్యక్రమంలో భాగంగా ఆదివారం సందర్శించారు. కాలనీలో నివాస గహల ప్రాంతాలు వర్షపు నీటితో తటాకాలను తలపిస్తూ దర్శనమిచ్చాయి. రహదారులు అధ్వానంగా ఉన్నాయి. పట్టణానికి దూరంగా అడవిలో ఉన్నామని రోడ్డు, మౌలిక వసతులు లేక అల్లాడుతున్నామని కాలనీ వాసులు తెలిపారు. ప్రజల సమస్యలపై అండగా నిలిచి పరిష్కారానికి పోరాడుతామని డాక్టర్ ఉగ్ర వారికి హామీ ఇచ్చారు. ప్రజల కష్టాలు తీరాలంటే టిడిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, తమ్మినేని వెంకట్ రెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, మనోహర్ రావు, చింతలపూడి తిరుపాలు, నారాయణ, పాలూరి సత్యం, ఈదర రవికుమార్, బుల్లా బాలబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

బీసీల అభ్యున్నతికి ఐక్యంగా కృషి

బీసీ సంఘాల నాయకులు

ప్రజాశక్తి -కనిగిరి

కార్తీక వనభోజనాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే , నాయకులు

కనిగిరి లోని వెంకటేశ్వర స్వామి దేవ స్థానం ప్రాంగణంలో బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన భోజనాలు ని ర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాలకు చెందిన నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాటకచ్చేరి అలరించింది. బీసీలకు రాజ్యాధికారం వచ్చేలా, అభ్యున్నతి సాధించేలా బీసీ సామాజిక వర్గాల వారు ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, బీసీ సంఘాల నాయకులు పి .మాల కొండయ్య, పెన్నా వెంకటేశ్వర్లు, డాక్టర్ పెరుగు మురళీకృష్ణ,వి.వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బైకు ఢీకొని ఆరోగ్యమిత్ర మృతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మృతి చెందిన రాంబాబు

బైకుఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధి లోని ఐనముక్కల గ్రామంలో ఆర్‌ఓఎం చర్చి సమీపంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఆరోగ్య మిత్ర దర్శనం రాంబాబు (42) మృతి చెందాడు. మృతుడు దోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో ఆరోగ్య మిత్రగా విధులు నిర్వహిస్తున్నారు. రోజులాగే ఆదివారం విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్నాడు. ఐనముక్కలలోని ఆర్‌సిఎం చర్చి సమీపంలోకి వెళ్లేసరికి నడుచుకుంటున్న వెళ్తున్న రాంబాబును బైకు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు రాంబాబును దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు.

పోలీసు స్టేషన్ ఎదుట గుంతల్లో గ్రావెల్ పోస్తున్న దృశ్యం

రహదారిపై గుంతలకు మరమ్మతులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఎక్కడ చూసిన రహదారులపై గుంతలే.. గత రెండు రోజులు కురిసిన వర్షాలకు గుంతలు మరింత పెద్దవిగా తయారయ్యాయి. దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టించుకోవాల్సిన ప్రజాప్రతినిధులు చేతులెత్తేశారు. మాకేం సంబంధం లేదన్న ట్లుగా ఆ గుంతల గురించి పట్టించుకోవడం లేదు. అధికారులు సైతం అటువైపు కన్నెత్తి చూడటం లేదు. శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని పాకల రోడ్డు వద్ద నుంచి సాయిబాబా గుడి వరకూ రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. కందుకూరు రోడ్డుది ఇదే పరిస్థితి. ఒవిరోడ్డుగా పిలవబడే ఈ రహదారిలో జాతీయ రహదారి నుంచి ఊళ్లపాలెం రోడ్డు వరకూ అన్ని గుంతలే.దీంతో రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. పాకల- శింగరాయ కొండ రహదారి గుంతల మయం కావడంతో ఆటో డ్రైవర్లు గుంతల్లో మట్టి పోసి మరమ్మతులు చేసుకున్నారు. ప్రస్తుత వర్షాలకు శింగరాయకొండ పోలీసులు పోలీస్‌స్టేషన్ ఎదుట గుంతలు ఏర్పడ్డాయి. ట్రాక్టర్ ద్వారా గ్రావెల్ తీసుకొచ్చి గుంతలకు మరమ్మతులు చేపట్టారు. ఈ గుంతలను ఎవరు పట్టించుకోకపోవడంతో తట్టుకోలేక పోలీసులు రంగంలోకి దిగి గుంతలను పూడ్చే బాధ్యతను తీసుకున్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : టిడిపి

ప్రజాశక్తి-సిఎస్.పురం

పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు బి.వెంగయ్య తెలిపారు. బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్‌సి.మాలకొండయ్య, షేక్.అబ్దుల్లా, బి.వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

నరసింహశాస్త్రికి నివాళి

ప్రజాశక్తి-పొదిలి

నివాళులర్పిస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

పొదిలి నగర పంచాయతీ పరిధిలోని పోతవరం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న దర్శి వెంకట లక్ష్మి నరసింహశాస్త్రి గుండెపోటుతో శనివారం మృతిచెందిన విషయం తెలిసిందే.. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు. శాస్త్రి మృతదేహాన్ని ఆదివారం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.రమేష్, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు పిల్లి రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి పెమ్మని బాలవెంకటేశ్వర్లు, డి.బాలకాశిరెడ్డి, గంజి రమణా రెడ్డి, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కాటూరి వెంకట నారాయణ బాబు, షేక్ నూర్జహాన్ బేగం, బండి అశోక్, సోమిశెట్టి చిరంజీవి, ఉపాధ్యాయులు ఉన్నారు.

పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

మండల పరిధిలోని ఏకునాపురంలో పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు చేపట్టాలని రైతు సంఘం మండల కార్యదర్శి మారం రెడ్డి రత్నారెడ్డి కోరారు. ఏకునాపురం ఎస్‌సి కాలనీలో సమస్యలపై కాలనీవాసులతో ఆదివారం మాట్లాడారు. ప్రధానంగా తాగునీటి సమస్య, పారిశుధ్య సమస్యలు నెలకొన్నట్లు గుర్తించారు. ఏకునాపురం ఎస్‌సి కాలనీలో పారిశుధ్యం అధ్వానంగా తయారు కావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అధికారులు పాలకులు స్పందించి వెంటనే పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

2న అఖండ పడిపూజ

ప్రజాశక్తి- దర్శి

దర్శిలోని పట్టణంలోని తమ నివాసగృహంలో వచ్చేనెల 2న అఖండ పడిపూజ నిర్వహిస్తున్నట్లు జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి, మాజీ ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి తెలిపారు. దర్శి మాజీ ఎమ్మెల్యే దివంగత బూచేపల్లి సుబ్బారెడ్డి, సినీహీరో కమలాకర్‌రెడ్డి జ్ఞాపకార్థంగా పడిపూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయ్యప్ప, ఆంజనేయ, శివ, భవానీ మాలధారణ దారులు పడిపూజలో పాల్గొని వారు కోరారు.

రాజ్యాంగానికి లోబడి జీవించాలి

మాట్లాడుతున్న సిరాజుల్ రహమాన్

బర్రెలక్కను గెలిపించాలి

ముస్లిములకు సిరాజుల్ రెహమాన్ పిలుపు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బర్రెలక్క అలియాస్ శిరీషను ముస్లిం సమాజం ఓట్లు వేసి గెలిపించాలని ప్రముఖ ప్రజాస్వామ్య, సెక్యులర్ మానవతావాది బ్రదర్ సిరాజుల్ రెహమాన్ పిలుపునిచ్చారు. ఆదివారం బాపట్ల పట్టణంలోని అన్నం సతీష్ కాపు కళ్యాణ మండపంలో జరిగిన ముస్లిం ఐక్య వేదిక ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత సమాజంలో జరుగుతున్న పోకడల గురించి వివరించారు. కొల్లాపూర్‌లోని ముస్లింలు ఏకతాటిపై నిలబడి ఆమెకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

బాపట్ల: జనాభా దామాషా పద్ధతి ద్వారా చట్టసభల్లో ముస్లింలకు సముచిత స్థానం కల్పించాలని ప్రముఖ ముస్లిం హక్కుల ఉద్యమ నాయకులు తెలంగాణకు చెందిన సిరాజుల్ రెహమాన్ అన్నారు. రాష్ట్ర ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం బాపట్ల అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ముస్లిం ఐక్యవేదిక సదస్సులో రాష్ట్రం నలుమూలల నుంచి పలువురు ముస్లిం ప్రముఖులు హాజరయ్యారు. బాపట్ల నియోజకవర్గ ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు మౌలా బేగ్ అధ్యక్షతన జరిగిన సదస్సులో సిరాజుల్ రెహమాన్ మాట్లాడుతూ ప్రధానంగా ముస్లింలను ఏకం చేయడమే రాష్ట్రస్థాయిలో ముస్లిం ఐక్యవేదికల లక్ష్యమన్నారు. సదస్సులో ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కలాం, అధికార ప్రతినిధి సయ్యద్ ఖలీల్ అన్వర్, నూర్, ఐక్యవేదిక బాపట్ల కమిటీ నాయకులు మహమ్మద్ గౌస్, షేక్ జిలాని, షేక్ తాజు, బాపట్ల అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ జిలాని, ప్రముఖ న్యాయవాది జమ్మద్ బాషా, నూర్ భాషా సంఘం నాయకులు ఎస్ సిద్దయ్య, రియాజ్, పలువురు ముస్లిం ప్రముఖులు, ముస్లిం మహిళా నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ధృవీకరణ పత్రం అందజేస్తున్న ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు

'సిద్ధార్థ' విద్యార్థినికి వెండి పతకం

ప్రజాశక్తి-భట్టిప్రోలు: మండల కేంద్రం భట్టిప్రోలులోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినికి రాష్ట్రస్థాయి త్రైక్వాండో పోటీల్లో వెండి పతకం లభించింది. ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు కడప జిల్లాలోని రైల్వే కోడూరులో రాష్ట్రస్థాయి త్రైక్వాండో పోటీలు జరిగాయి. అండర్ 17 మహిళా విభాగంలో జరిగిన పోటీలలో పాఠశాల 9వ తరగతి విద్యార్థిని గూడవల్లి తేజశ్రీ మల్లీ ఈ వెండి పథకాన్ని సాధించటం గర్వకారణంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు విద్యార్థినిని దుశ్శాలువాతో సత్కరించి, ధ్రువీకరణ పత్రం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వి భారతి, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

డ్రైవర్ పాడె మోసిన మాజీ మంత్రి దగ్గుబాటి

ప్రజాశక్తి-కారంచేడు: తన అంతరంగికుడు, డ్రైవర్‌గా పనిచేస్తున్న వ్యక్తి మృతి చెందడంతో పాడెమోసి తన అభిమానాన్ని చాటుకున్నారు మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి, దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న హనుమయ్య చౌదరి(71) శనివారం గుండెపోటుతో మరణించారు. దగ్గుబాటి వెంకటేశ్వర్లు ఓ సామాన్యుడిలా డ్రైవర్ పాడెను మోశారు. కారంచేడులో ఆదివారం హనుమయ్య చౌదరి అంత్యక్రియలు జరిగాయి. దగ్గుబాటి వెంకటేశ్వరరావుతో పాటు ఆయన కుమారుడు హితేష్ హాజరై ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాశక్తి-రేపల్లె

ప్రతి వ్యక్తి భారత రాజ్యాంగానికి లోబడి జీవించినప్పుడే నవ సమాజ స్థాపన సాధ్యమవుతుందని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ అన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల్ని తెలిసికొని, విధుల్ని గౌరవించినట్లయితే అంబేద్కర్ కోరుకున్న సమసమాజం స్థాపించవచ్చునని అన్నారు. సమాజంలో ఇతరులకు సహాయం చేయడం అలవాటు చేసుకోవాలని అన్నారు. రంగు, కులం, మతం, ప్రాంతీయ భేదాలు లేకుండా, పరమత సహనం కలిగి వుండాలని, రాజ్యాంగ పీఠికను ప్రతి ఒక్కరూ గౌరవించాలని చెప్పారు. భారత పౌరులు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడేందుకు రాజ్యాంగంలో సమానత్వపు హక్కు, వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యపు హక్కు, దోపిడీని నిరోధించే హక్కు, మత స్వాతంత్ర్యపు హక్కు విద్య, సాంస్కృతిక హక్కులను రాజ్యాంగంలో పొందుపరచి వీటి పరిరక్షణ బాధ్యతలను న్యాయస్థానాలకు అప్పగించిందన్నారు.

మార్టూరు రూరల్: భారతదేశంలోని అన్ని వర్గాల ప్రయోజనాలను రాజ్యాంగంలో పొందుపర్చడం వల్ల భారత రాజ్యాంగం సువిశాల రాజ్యాంగంగా ఆవిర్భవించిందని మార్టూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అక్కేశ్వరరావు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ ముసలం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. రాజ్యాంగం రూపకల్పనకు కృషి చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ కార్యాలయ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకి: రాజ్యాంగ ఆమోద దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దళిత బహుజన సంఘాలు విజ్ఞప్తి చేశాయి. స్థానిక బంగ్లా రోడ్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు అద్దంకి నియోజకవర్గ అధ్యక్షుడు అంకం కిరణకుమార్ అధ్యక్షత వహించి మాటాడారు. భారత రాజ్యాంగ పీఠికను రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ వై నాగేశ్వరరావు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మంద జోసెఫ్, బిఎస్‌పి నియోజకవర్గ కన్వీనర్, ఎర్రమోతు రమేష్ (ఏజపి) ఎస్ సాంసంగ్, అల్లడి ఆంజనేయులు, అంకమ్మరావు, బుచ్చిబాబు, కోటేశ్వరావు, శ్రీనివాసరావు, కొంగల శ్రీనివాస్, పులి వికాస్, కొండ్రు వీరాంజనేయులు, సురేంద్ర, జేమ్స్, రూపేష్, రాజశేఖర్, సురేష్ హనుమంతరావు, కోటి, ఇటీల్ శ్రీనివాసరావు, దార్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రేపల్లె: భారతదేశంలో ఉన్న కులాలు, మతాలు ప్రాంతాలన్నింటినీ సమన్వయం చేస్తూ భిన్నత్వంలో ఏకత్వంగా భారతదేశం 70 సంవత్సరాలుగా మనగలుగుతున్నదంటే అది భారత రాజ్యాంగం విశిష్టతని జై భీమ్ రావు భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు న్యాయవాది దోవ రమేష్ రాంజీ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం బాపట్ల జిల్లా

ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం

రేపల్లెలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సిపిఎం నాయకుడు సిహెచ్ మణిలాల్

రేపల్లె నియోజకవర్గ కేంద్రం పట్టణంలోని తాలూకా సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోతార్లంక శివ వెంకటేశ్వరరావు, రేపల్లె మండల కన్వీనర్ కర్ర బాబూరావు, వేమూరు నియోజకవర్గ నాయకులు, జడ రవీంద్రబాబు, దళిత నాయకులు పంతగాని నాగేశ్వరరావు, బుస్సా శ్రీనివాసరావు, వాసు బాబు తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: భారత రాజ్యాంగ, సాంఘిక దినోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి సుందర్రావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డివి లలిత కుమారి, జడ్పిటిసి తిరువీదుల ఉదయభాస్కర్ బాలాజీ, మల్లేశ్వరరావులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జై భీమ్ భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు గోవా రమేష్ రాంజీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు పాఠశాల హెచ్ఎం సి రామకోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, దళిత సంఘ నాయకులు, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్: విద్యా పరిషత్ ఉన్నత పాఠశాల ఇడుపులపాడులో రాజ్యాంగ దినోత్సవాన్ని, 76వ ఎన్‌సిసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పంచాయతీ సెక్రటరీ పోపూరి శేషగిరిరావు, ప్రధానోపాధ్యాయుడు పిడపర్తి పేరిరెడ్డి రాజ్యాంగ సభ అధ్యక్షులు డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి, రాజ్యాంగ రచనా సంఘం అధ్యక్షుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులచే పాఠశాల సిబ్బందిచే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఎన్‌సిసి కేర్‌టేకర్, బండారు అనిల్‌కుమార్, కంబాలపాటి నర్సయ్య, పంచాయతీ సిబ్బంది చందలూరు అఖిల్ పాల్గొన్నారు.

బాపట్ల రూరల్: బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో భారతీయ రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఇన్‌ఛార్జి అసోసియేటెడ్ డీన్ డాక్టర్ బి హరిబాబు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఓఎస్ఏ డాక్టర్ గణేష్ బాబు భారత రాజ్యాంగ దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేశారు. అసోసియేట్ డీన్ ఇన్‌ఛార్జి హరిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యాసరచన పోటీలలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నెగ్గిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కే లావణ్య, డి విజయ్ కుమార్, బి రాకేరణ్, జి వీరప్రసాద్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సంతమాగులూరు: సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో ఆదివారం భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ, చదవడం మాకిష్టం కార్యక్రమాలు గ్రంథ పాలకుడు బాదం విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో పాతమాగులూరు గ్రామ వార్డు సభ్యులు బండి ఓబుల్‌రెడ్డి పాల్గొని విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

చీరాల: మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ పరిపాలనకు దిక్సూచి లాంటిదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దేవరపల్లి రంగారావు అన్నారు. ఆదివారం రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేరాలలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కె సురేష్, బండ్లమూడి విజయ్ కుమార్, మేనుగ రమేష్‌బాబు, షేక్ మస్తాన్‌వలి, కోటయ్య, పెర్ల బుజ్జిరాజు, కొరద్దుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవాంగపురి పంచాయతీలో..

ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని దేవాంగపూరి కార్యదర్శి బాపూజీ అన్నారు. ఆదివారం రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా మండలంలోని దేవాంగపురి పంచాయతీలో గ్రామ కార్యదర్శి బండారు మురళి బాపూజీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు వీఆర్వో జయబాబు, ఓబీసీ నాయకులు నాసిక శివాజీ, బొడ్డు లలిత కుమార్, బుద్ది కోటేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ గుడిమీ సంజీవ్ కుమార్, లేళ్ల వంశీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నగరం: స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలోని రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కాన్స్టిట్యూషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి నగరం మండల తహశీల్దారు మాణిక్యాల ప్రమీల హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎం వెంకట శివయ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ పి అమరేష్, శ్రీమతి శ్రీదేవి, డాక్టర్ బి ప్రకాష్‌బాబు, సిహెచ్ అనిల్‌బాబు, బి వెంకటేశ్వర్లరావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

అసౌకర్యం లేకుండా చూడాలి

ప్రజాశక్తి-వేటపాలెం

కార్తీక పౌర్ణమి సందర్భంగా సముద్ర స్నానాలకు విచ్చేసే ప్రజలకు ఎలాంటి అవసరం లేకుండా చూడాలని జిల్లా పంచాయతీ అధికారి దాసరి రాంబాబు ఆదేశించారు. ఆదివారం మండల పరిధిలోని అక్కయ్యపాలెం పంచాయతీ రామాపురం సముద్ర తీర ప్రాంతంలో ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యం, తాగునీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. వేల సంఖ్యలో వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని మరుగుదొడ్ల నీటి వసతులపై ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ చింతల విద్యాసాగర్ తెలిపారు. తీర ప్రాంతంలో సముద్ర స్నానాల సందర్భంగా ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడాలని ఆయన స్థానిక అధికారులతో చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోలీస్ ఫిట్టింగ్ వైద్య శిబిరాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ కాశీవిశ్వనాథం, కార్యదర్శి పి పూర్ణకుమారి పాల్గొన్నారు.

వెంకటేష్‌కు వైసీపీ నేతల పరామర్శ

ప్రజాశక్తి-చీరాల

చీరాల మండలం బోయినవారిపాలెం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స అనంతరం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఇంటికి వెళ్లిన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబును హైమా హాస్పిటల్ అధినేత డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు వైసిపి నాయకులు జయరాజు పరామర్శించారు. కౌన్సిలర్ గోలి స్వాతి, గోలి రవి, గొర్రెముచ్చు సోనీ, కలేషా, పి మాబుసుభాని పరామర్శించారు. అదే విధంగా ఈ వైసిపి నాయకులు సాయల వాసు, కటారి సీత రామయ్య, గొర్ల శ్రీనివాసరావు, మారుబోయిన ప్రేమ్‌చంద్, నర్రా బ్రహ్మయ్య, చప్పిడి రామచంద్ర, శీలం వెంకటేశ్వర్లమ్మ, షేక్ మస్తాన్, విజయలక్ష్మి, వరదా, నూర్ మహమూద్, బుర్ల సాంబయ్య, గవిని సాయి, పిట్టు నాగరాజు, గవిని కోటేశ్వరరావు, గవిని బుజ్జి, గవిని కొండలు, గవిని బ్రహ్మయ్య, చీదరబోయిన శ్రీనివాసరావు,చీదరబోయిన గోపి

వెంకటేష్‌ను పరామర్శిస్తున్న డాక్టర్ హైమా సుబ్బారావు

రాజు, పరాన్ కాలేషా, గవిని భాను ప్రకాష్, బుర్ల రామారావు, బలగాని సుబ్బారావు గౌడ్, బుర్ల నాగరాజు, బుర్ల సురేష్ ఈ రోజు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని వారి నివాసం వద్ద కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ బాబు పార్టీ నాయకులతో మాట్లాడారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ పార్టీని బలోపేతం చేయాలని వారికి సూచించారు.

యుటిఎఫ్‌కు ఎల్లప్పుడూ సహకరిస్తాం

జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-దర్శి

యుటిఎఫ్‌కు తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో దర్శిలో నూతనంగా నిర్మించిన దాచూరి రామిరెడ్డి యుటిఎఫ్ భవనాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం ఆదివారం ప్రారంభించారు. అనంతరం జిల్లా 49వ కౌన్సిల్ సమావేశాలు స్థానిక పిజిఎన్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశానికి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ధనిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ 2024లో బూచేపల్లి సుబ్బారెడ్డి దర్శిలో పోటీ చేసినప్పుడు దాచూరి రామిరెడ్డి సహకారంతో యుటిఎఫ్ తమకు సహకరించిందన్నారు. అందుకే ఆయన పేరుమీదుగా నిర్మించిన భవనానికి తాము తమవంతు సహకారం అందించినట్లు తెలిపారు. బూచేపల్లి సుబ్బారెడ్డి ఆశయాలకు అనుగుణంగా తాను, తమ కుమారుడు శివప్రసాద్‌రెడ్డి యుటిఎఫ్‌కు ఎల్లప్పుడూ అండగా ఉంటూ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. తొలుత యుటిఎఫ్ కార్యాలయం నుంచి గడియారస్తంభం సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. యుటిఎఫ్ జెండాను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరారెడ్డి ఆవిష్కరించారు. విద్యార్థులు కోలాటం ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం జిల్లా కౌన్సిల్ సమావేశం, నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు మీనిగ శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి కాసిం, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు శ్రీనివాసరావు, గౌరవ ప్రధాన కార్యదర్శి బాబురెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు రమణారెడ్డి, ఎంపిపి సుధారాణి, వైస్ ఎంపిపి సోము దుర్గారెడ్డి, ఎంపిడిఒ కుసుమ కుమారి,ఎంఇఒ కాకర్ల రఘురామయ్య, నాయకులు అబ్దుల్ హై, జి.ఉమామహేశ్వరి, కోటేశ్వరరావు, ఐదు మండలాల యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.శ్రీనివాసులురెడ్డి, మాధవరావు, వెంకటరెడ్డి, రోశయ్య, తిరుపతిరెడ్డి, శ్రీనివాసరావు, నాగాజు, ఎస్.కోటయ్య, టి.రాజశేఖర్, రామిరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ నిరంతర పోరాటం : విఠపు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం

ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ నిరంతర పోరాటం కొనసాగిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రభుత్వ సంస్కరణల వల్ల ఎన్నడు లేని విధంగా దాదాపు 5 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గారన్నారు. రాష్ట్రంలో 34వేల ప్రాథమిక పాఠశాలలు ఉంటే అందులో 12వేలు ఏక ఉపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ప్రభుత్వ పాఠశాలలకు రూ.63వేల కోట్లు ఖర్చు చేశారని, పిల్లల హాజరు 22 శాతం పెరిగినట్లు చెబుతున్నారన్నారు. సంస్కరణలో భాగంగా 3.75 లక్షల మంది విద్యార్థులు బయటకు వెళ్లిపోయారన్నారు. మరో 1.50లక్షల మంది పిల్లలు కూడా అనధికారికంగా బయటకు వెళ్లినట్లు తమ వద్ద లెక్కలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడాల్సిన ప్రభుత్వాలు సంస్కరణల మూలంగా ప్రభుత్వ పాఠశాలలు దెబ్బతింటున్నాయన్నారు. ఒరిస్సాలో 81 శాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగారన్నారు. మన రాష్ట్రంలో మాత్రం తగ్గారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పాత పెన్షను విధానాన్ని

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ గౌతమి

220 మందికి వైద్య పరీక్షలు

నాగులుప్పలపాడు : హైదరాబాద్‌కు చెందిన స్టార్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉప్పుగుండూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.గౌతమి షుగరు, బిపి వ్యాధులకు సంబంధించి 220 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత హెల్త్ సూపర్ వైజర్ కెవిఎల్. నాగేశ్వర రావు, స్వాతి అనురాధ, దుర్గ ప్రసాద్, వీర బ్రహ్మాచారి, ఆర్ఎస్ నాయుడు , ఫౌండేషన్ అధ్యక్షులు సూరి లతారెడ్డి తదితరులు పాల్గొన్నారు

హింస లేని సమాజం కోసం ఉద్యమిద్దాం

ఐద్వా జిల్లా నాయకురాలు నెరుసుల మాలతి

ప్రజాశక్తి -సంతనూతలపాడు

మాట్లాడుతున్న నెరుసుల మాలతి

హింస లేని సమాజం కోసం ఉద్యమిద్దామని ఐద్వా జిల్లా నాయకురాలు నెరుసుల మాలతి తెలిపారు. స్థానిక జడ్‌పి హైస్కూల్ వద్ద ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలతి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింస, అత్యాచారాలు, వరకట్న హత్యలు, గృహహింస, లైంగిక వేధింపులను అరికట్టాలనే లక్ష్యంతో 1999లో ఐక్యరాజ్య సమితి నవంబర్ 25న హింస వ్యతిరేక దినంగా ప్రకటించినట్లు తెలిపారు. మహిళలపై జరుగుతున్న హింసను, అఘాయిత్యాలను అరికట్టాల్సిన పాలకులు వాటిని పెంచి పోషించేందుకు దోహదపడటం సిగ్గుచేటని తెలిపారు. బిజెపి అధికారంలోకి వచ్చాక మహిళలపై అరాచకాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను వంటింటికి పరిమితం చేయాలనే మనుధర్మ శాస్త్రం ఆధారంగా బిజెపి పాలన సాగుతుందన్నారు. అందులో భాగంగానే ఇలాంటి అఘాయిత్యాలు పెరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కె.లత, విద్యార్థినులు పాల్గొన్నారు

పేదల హృదయాల్లో 'ముప్పరాజు' స్థానం పదిలం

సిపిఎం మండల కార్యదర్శి మస్తాన్

ప్రజాశక్తి-కొండెపి

ముప్పరాజు శేషయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

కష్టజీవుల విముక్తి కోసం పరితపించిన ముప్పరాజు శేషయ్య మరణించి 23 ఏళ్లు గడిచినా.. పేదల హృదయాల్లో ఆయన స్థానం పదిలంగా ఉందని సిపిఎం మండల కార్యదర్శి కెజి. మస్తాన్ తెలిపారు. పెరిదేపిలోని ఎంఎస్ విజ్ఞాన కేంద్రంలో ముప్పరాజు శేషయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా శేషయ్య చిత్రపటానికి అంగలకుర్తి జాంబులు , బ్రహ్మయ్య అధ్యక్షతన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన శేషయ్య విద్యార్థిగా ఉన్నప్పుడే బాల సంఘాన్ని స్థాపించి శాస్త్రీయ దృక్పథం కలిగించే కృషి చేశారన్నారు. ధనిక రైతు కుటుంబంలో జన్మించినా సమాజంలో అట్టడుగునున్న కష్టజీవుల హక్కుల కోసం అంకితభావంతో పనిచేశారని తెలిపారు. భూమి పంచాలని, కనీస వేతనాలు ఇవ్వాలని దళితులకు, బలహీన వర్గాలకు నివాస స్థలాలు కావాలని శేషయ్య ఆధ్వర్యంలో 46 యేళ్ల క్రితం పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆ పోరాటాల గురించి ప్రజలు నేటికి నిత్యం చెప్పుకుంటూ ఉంటారన్నారు. పెరిదేపి గ్రామం నుంచి పూర్తి కాలం కార్యకర్తలుగా తీర్చిదిద్ది గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ కార్యకర్తల తయారు చేసిన ఘనత శేషయ్యకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పరాజు శేషయ్య సతీమణి లక్ష్మమ్మ, పార్టీ నాయకులు ఆదిలక్ష్మి, సిపిఎం మండల కమిటీ సభ్యులు కాలే మల్లికార్జున, అంగలకుర్తి చిన్నబ్రహ్మయ్య, కౌలురైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల చిన్నపేతురు, మల్లె కొండయ్య, గడ్డం వందనం, మల్లెల పేతురు, మాజీ ఎంపిటిసి పోగు ప్రసాదు, మల్లెల నిర్మల, లక్ష్మీపోగు దేవారం, గంటనపల్లి కృష్ణమూర్తి , సామేలు పాల్గొన్నారు.

పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండల పరిధిలోని పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థినులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ తెలిపారు. అండర్-19 బాలికల విభాగంలో కె.నందిని (డిస్కస్‌త్రో), వి.అక్షయ(ట్రిపుల్ జంప్), కె.తిరుపతమ్మ (షాట్ పుట్),వి.వైష్ణవి(ట్రిపుల్ జంప్),జి.ఎస్తేరు రాణి(800 మీటర్ల పరుగు) పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ విద్యార్థులు ఈ నెల 27 నుంచి 29 వరకూ పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయిపోటీల్లో పాల్గొంటారనివ్యాయామ ఉపాధ్యాయుడు పి.హజరత్తయ్య తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

నాసా ప్రాజెక్టుకు ఎంపికైన విద్యార్థులు

నాసా ప్రాజెక్టుకు 'శ్రీచైతన్య' విద్యార్థులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌కు చెందిన 9 మంది విద్యార్థులు నాసా ప్రాజెక్ట్ తయారీకి ఎంపికయ్యారు. అందులో భాగంగా పాఠశాలలో ఆదివారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శింగరాయకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యాయుడు బి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలపై విద్యార్థులకు ఆసక్తి కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. దీనివల్ల విద్యార్థుల్లో సజనాత్మక, ఆలోచనా శక్తి మెరుగు పడుతుందన్నారు. నాసా ప్రాజెక్టు గురించి వివరించి విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ బి.లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రాజెక్టు, విధివిధానాలు, గతంలో శ్రీ చైతన్య సాధించిన విజయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ఆర్.శ్రీనివాసరావు, నాసా ప్రాజెక్టు ఇన్‌ఛార్జి లింగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూకసాని బాలాజీకి సన్మానం

ప్రజాశక్తి-వెలిగండ్ల

టిడిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ మండల పరిధిలోని మొగులూరు గ్రామంలో ఆర్య వైశ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గంలో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించాలన్నారు. ఉగ్ర గెలుపుకోసం కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం ఆర్యవైశ్యులు నూకసాని బాలాజీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ ఆర్యవైశ్య నాయకుడు బైసాని సుబ్రహ్మణ్యం, టిడిపి ఆర్యవైశ్య మండల నాయకులు సోమిశెట్టి వెంకట సుబ్బారావు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు బైసాని మనోహర్, టిడిపి గ్రామ అధ్యక్షుడు బల్లాటి బాలకోటిరెడ్డి, కాకునూరి కంబగిరి, వేణుగోపాల్, నరేంద్ర, నాయుడు, నారపరెడ్డి వెంకటరెడ్డి, పెద్దన్న, యోహాను, మౌలాన, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కులు అందజేస్తున్న మంత్రి సురేష్

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ లబ్ధిదారులకు అందజేశారు. స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో 37 మందికి రూ. 31.7 లక్షల చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా, సర్పంచులు రామావత్ అరుణాబాయి, ఏకుల ముసలారెడ్డి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, పబ్బిశెట్టి శ్రీనివాస్, వైసిపి అధికార ప్రతినిధి నర్రెడ్డి వెంకటరెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ కొర్రపోలు జయరావు, శ్రీశైలం దేవస్థానం మాజీ డైరెక్టర్ ఐవి. సుబ్బారావు, వైసిపి ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్ పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కమిటీ

యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

యుటిఎఫ్ మండల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మొద్దు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కోటపాటి శ్రీనివాసులు, గౌరవాధ్యక్షుడిగా మందగిరి వర్ధన్, ఉపాధ్యక్షుడిగా సుబ్బారెడ్డి, కార్యవర్గ సభ్యులుగాకాశీరాములు, రామకృష్ణ నాయక్, సన్నిధి కిశోర్, కిరణ్ కుమార్, షరీఫ్, శ్రీనివాసులు, మహంతా నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారి చేత గౌరవాధ్యక్షుడు మందగిరి వర్ధన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

36 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని కట్టావారిపాలెం గ్రామంలో మన ఊరి ఆరోగ్య వికాసం సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలులోని దేవి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కంకణాల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో 36 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ రావెళ్ల వెంకట్రావు, గ్రామ పెద్దలు బొక్కిసం సుబ్బారావు, మానికొండ వెంకటేశ్వర్లు, మస్తాన్‌రావు, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నల్లమల అటవీ ప్రాంతంలోని ఇష్టకామేశ్వరి చెంచుగూడెంలో పాలుట్ల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ పి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ రాజ్యలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గిరిజనులతో మాట్లాడి వైద్య చికిత్సలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చిన్నారులు,గర్భిణులకు వ్యాక్సిన్‌లు వేశారు. రక్తహీనతతో బాధ పడుతున్న వారికి ఐరన్ టానిక్‌లు, మాత్రలు, ప్రొటిన్ పౌడర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జానారెడ్డి, మాధవి, నలగాటి వెంకట్రామయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ఆచరణలో చేసి చూపుతున్న గొప్ప నాయకుడు సిఎం జగన్మోహన్‌రెడ్డి అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సంధర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు సక్రమంగా పని చేస్తేనే రాజ్యాంగ స్ఫూర్తి పరిఢవిల్లుతుందన్నారు.కొందరు వ్యక్తులు ఆ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటరానితనం అనే సామాజిక రుగ్మతను స్వయంగా ఎదుర్కొని దేశ ప్రజలందరికీ సామాజిక న్యాయం అందేలా రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు. అందరికీ సమానావకాశాలు కల్పించా లనే గొప్ప ఆలోచనతో ముఖ్యమంత్రి జగన్ పాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్లు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సింగారెడ్డి పోలిరెడ్డి, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా, వైసిపి అధికార ప్రతినిధి నర్రెడ్డి వెంకటరెడ్డి, సర్పంచులు రామావత్ అరుణాబాయి, ఏకుల ముసలారెడ్డి, వెంకటేశ్వర్లు నాయక్, ఎఎంసి వైస్ చైర్మన్ కొర్రపోలు జయరావు, ఎన్‌ఆర్‌ఇజిఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ అడిపి కరుణాకర్, వైసిపి ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం : భారత రాజ్యాంగం అమలుతో దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం సాధ్యమైందని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జార్జి విద్యా సంస్థల కార్యదర్శి ఆదిమూలపు విశాల్, త్రిపురాంతకం ఎంపిపి కోట్ల సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు పిచ్చయ్య, సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునర్జునరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, కౌన్సిలర్లు కశ్శెట్టి నగేష్‌కుమార్, షేక్ చిన్నషెక్షావలి, వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శి బొగ్గరపు శేషగిరిరావు, వైసిపి నాయకులు గుంటక చెన్నారెడ్డి, షేక్ కరీంబాష, బూదాల్ సతీష్ పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

టంగుటూరు : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు గుమ్మడి వర్ధన రాజు, పుర ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దర్శి : రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ కాకర్ల రఘురామయ్య, ఇర్మియా, గర్నెపూడి ప్రేమ్‌కుమార్, సంఘ సేవకులు,జీవిరత్నం, ప్రజా సంఘాల నాయకులు బ్రహ్మయ్య, మోషే, నాగమణి, కోటేష్ పాల్గొన్నారు.

మార్కాపురంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

కొండపి : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కొండపి శాఖ గ్రంథాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుర్రపడియ గ్రామ సర్పంచి ఆళ్ల శ్రీనివాసులరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్బారావు, లక్ష్మీనారాయణ, బచ్చల కోటేశ్వరరావు, ఇంజినీర్ సుబ్బారావు, మాజీ సర్పంచి యోగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు

చీమకుర్తి : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరముందని జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వేమా యల్లయ్య మెమోరియల్ ప్రాంగణంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎస్ఐ రామిరెడ్డి,ఎంపిడిఒ రాఘవేంద్రరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, బీసీ నాయకులు గోపురపు చంద్ర, వైసిపి చేనేత విభాగం అధ్యక్షుడు యానాదిశెట్టి, పిల్లి కోటి,కుంచాల రాంబాబు పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరణ

మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ వర్ధంతి సభకు బ్రోచర్‌ను జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సుజన్,జిల్లా నాయకులు మందా సుధాకర్,కన్నా, బాలాజీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-మార్కాపురం

పార్టీలో చేరిక వారికి కండువాలు కప్పుతున్న కందుల

మార్కాపురంలోని 14వ వార్డుకు చెందిన 100 కుటుంబాలు వారు ఆదివారం టిడిపిలో చేశారు.వారికి మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి కందుల నారాయణరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో పెద్ద కాసిం, ఇమ్రాన్, ఇమామ్, అబ్దుల్ హమీద్, మౌలాలి, పత్తి రమేష్ నాయుడు, గుర్రాల పెదకాశిం, సయ్యద్ ఇమామ్, సయ్యద్ ఇమ్రాన్, మున్న, కిషోర్, సుభాని, సయ్యద్ రహమతుల్లా, కరీం బాషా, రసూల్, సింగరయ్య, చల్లా శ్రీను, అల్లా బకాష్, యాసీన్, మెకానిక్ భాష, బాలాజీ సింగ్, సయ్యద్ మెహబూబ్ బాషా, రమేష్, శ్రీనివాసులు, పత్తి శ్రీకాంత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, క్లస్టర్ ఇన్‌ఛార్జి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున రావు, తాళ్లపల్లి వెంకట సత్యనారాయణ, పఠాన్ గులాబ్‌ఖాన్, సయ్యద్ గఫార్ పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలని కోరుతూ కొప్పోలు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, బి. రాఘవరావు, మధిర ఆదినారాయణ, సిద్ధయ్య, శ్రీనుబాషా, వెంకటేశ్వరరెడ్డి, అంజిరెడ్డి, లింగయ్య పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఒంగోలు

సాధికార యాత్రకు అపూర్వ స్పందన

మాజీ ఎమ్మెల్యే కదిరి

ప్రజాశక్తి-సిఎస్‌పురం

వైసిపి రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సామాజిక సాధికారత బస్సు యాత్రలకు అపూర్వ స్పందన లభిస్తున్నట్లు కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకులు కదిరి బాబూరావు తెలిపారు. మండల పరిధిలోని శీలంవారి పల్లిలోని తన కార్యాలయంలో ఆదివారం విలేకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కదిరి మాట్లాడుతూ ఇప్పటి వరకూ అనగారిన వర్గాల బాధలే విన్నవారేలేరని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాతే బడుగు బలహీన వర్గాలకు గుర్తింపు లభించినట్లు తెలిపారు. సామాజిక న్యాయం సాకార మైందన్నారు. గడిచిన నాలుగున్న రేళ్ళల్లో ఎస్‌సి,ఎస్‌టి, బీసీ, మైనారిటీలకు వైసీపీ ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధి గురించి వివరించేందుకు ఈ యాత్ర ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదవాడి బాగోగులు, పేదవాడి సంతోషమే ధ్యేయమంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నట్లు తెలిపారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-పొదిలి

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మార్కాపురం, కనిగిరి నియోజకవర్గాల స్థాయి అభివృద్ధి అధికారి సాయికుమార్ తెలిపారు. మండల పరిధిలోని ఓబులక్కపల్లి, జువ్వలేరు గ్రామాలలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ఆయా గ్రామాల సర్పంచులు ఆవుల వెంకట సుబ్బారెడ్డి, శనగల సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ జి. శ్రీకష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో అమలు జరుగుతున్న పథకాల వివరించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లోని సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం యువ రైతు వెంకటేశ్వర్లును సత్కరించారు. విద్యార్థులకు గ్రామాభివృద్ధిపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న సర్పంచులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ సుధా భారతి, ఎంఇఒ శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరలు పాల్గొన్నారు.

జాతీయ అవార్డుకు ఎంపిక

ప్రజాశక్తి-రేపల్లె

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అందించే ప్రతిష్టాత్మక జాతీయ అవార్డుకు డాక్టర్ పావని ప్రియాంక ఎంపిక కావటం అభినందనీయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. డాక్టర్ పావని ప్రియాంక, నియోజకవర్గ వైసీపీ నాయకులు డాక్టర్ ఈవూరి గణేష్ మేన కోడలు కావటం విశేషం అన్నారు. ఆమె గత కొంతకాలంగా తెనాలి హ్యాపీ హాస్పిటల్లో చిన్నపిల్లల వైద్యనిపుణురాలుగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ మేరకు ఆదివారం కేసన శంకరరావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈవూరి మంజులవాణి, ఈవూరి సుబ్బారావు మెమోరియల్ హాస్పిటల్ సిబ్బంది, హ్యాపీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ నమూనా పరీక్ష

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ఆర్థికంగా వెనుకబడి, ప్రతిభగల విద్యార్థులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్) పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఏపీ స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతల సుబ్బారావు ఆధ్వర్యంలో స్థానిక మద్ది సత్యనారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యద్దనపూడి, మార్టూరు మండల పరిధిలోని 150 మంది విద్యార్థులకు నమూనా పరీక్షను నిర్వహించారు. తెనాలి ఉప విద్యాశాఖాధికారి మన్నెం నిర్మల రూబెన్ పరీక్షలను పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో ద్రోణాదుల, యద్దనపూడి జడ్పీ హైస్కూల్స్ ప్రాధానోపాధ్యాయులు పోతురాజు, దేవేంద్రరావు, నాగేశ్వరరావు, గంగాధరరావు, రామకోటేశ్వరరావు, అంజనేయరాజు, శేషగిరిరావు, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంగులూరు: పంగులూరు హైస్కూల్‌లో, ఆదివారం ఎన్ఎంఎంఎస్ మోడల్ పరీక్ష జరిగింది. ఈ పరీక్షకు బూదవాడ, కొండమూరు, కోటపాడు, పంగులూరు పాఠశాలల నుంచి 70 మంది విద్యార్థులు హాజరైనట్టు స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ వడ్లమూడి వేణుబాబు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి సహకరించిన ఉపాధ్యాయ మిత్రులందరికీ, ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

బిఎఫ్ఏ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం భట్టిప్రోలు అద్దేపల్లి ప్రధాన రహదారుల వెంట మొక్కలు నాటారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు 200 మొక్కలకు పైగా నాటిన ఈ మొక్కల సంరక్షణకు కూడా అవసరమైన ఫినిషింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటిసి తిరువీధుల ఉదయభాస్కరి, ఎంపీపీ రావూరి వెంకట లలిత కుమారి పాల్గొన్నారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని, మొక్కల పెంపకం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మొక్కల నుంచి ప్రతిరోజూ వెలువడే ఆక్సిజన్ ద్వారా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి గోపీనాథ్, దొంత ఆదినారాయణ, సభ్యులు, భట్టిప్రోలు శ్రీధర్, విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ ఎంపీ వెంకట్రావు, విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

న్యాయవాద వృత్తి ఉన్నతమైంది: జడ్జి

ప్రజాశక్తి-బాపట్ల

సమాజంలో న్యాయవాద వృత్తి ఎంతో ఉన్నతమైందని బాపట్ల అదనపు సీనియర్ సివిల్ జడ్జి జి వాణి అన్నారు. ఆదివారం 'లా'డే సందర్భంగా బాపట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభకు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు భీమా లీలాకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ సమాజంలో న్యాయవాద వృత్తికి ఎంతో గౌరవం ఉందని అన్నారు. ప్రతి న్యాయవాది రాజ్యాంగానికి బద్ధులై విధులు బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. సమాజ శ్రేయస్సుకు న్యాయవాదులు ప్రధాన భూమిక నిర్వహించాలన్నారు. సభలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి రుక్మిణీ మాట్లాడుతూ న్యాయవాదులు సమాజంలో బాధ్యతతో మెలగాలని, కక్షిదారులకు సత్వర న్యాయ సహాయం అందించాలని అన్నారు. సభలో ఎజిపి శ్యామలాదేవి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ఎ రవిబాబు, సీనియర్ న్యాయవాదులు సి

మాట్లాడుతున్న న్యాయమూర్తి వాణి

ప్రేమ్‌చంద్, యలవల నరేష్‌బాబు, బండి రామ్మూర్తి నాయుడు, సిహెచ్ ఆంజనేయులు, స్టాలిన్ విమల్ కుమార్, సతీష్ రాజా, తోట రామాంజనేయులు, మహిళా న్యాయవాదులు మాధురి, ఆకాంక్ష, జూనియర్ న్యాయవాదులు ఎనుముల భాస్కర్‌గౌడ్, హేమంత్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రగడ కోటయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-రేపల్లె

ప్రజా బంధు, చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య 28వ వర్ధంతి రేపల్లె చేనేత సహకార సంఘం వద్ద జరిగింది. తొలుత కోటయ్య విగ్రహానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏవి సుబ్బారావు పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రేపల్లె చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు పట్టెం శ్రీనివాసరావు మాట్లాడుతూ చేనేతరంగ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే తన ఊపిరిగా తుదిశ్వాస వరకు కృషి చేసిన కోటయ్య 1915 జూలై 26న జన్మించారని అన్నారు. చేనేత సహకార సంఘాల ఏర్పాటులోనూ ఆయన సేవలు నిరుపమానం. రాజకీయాలు, చేనేత రంగానికి అంకితమైన ప్రగడ కోటయ్య చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడిగా చేనేత పరిశ్రమ పరిరక్షణ, కార్మికుల సంక్షేమానికి చివరిక్షణం వరకు కృషి చేసిన ప్రగడ కోటయ్య 1995 నవంబర్ 26న తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో దేశంలో చేనేత పరిశ్రమ, కార్మికులు పెద్ద దిక్కును కోల్పోయినట్లయింది. ఈ కార్యక్రమంలో జొన్నాదుల శ్రీనాగరాజు, రేపల్లె పద్మశాలీ సంఘం అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, ఇసుకపల్లి చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు కౌతారపు నాంచారరావు, నారాయణ, రామమోహనరావు, గట్టు రాఘవయ్య, కౌతరపు శోభన్‌బాబు, యంగల సంజీవయ్య, అడిగోపుల రాంబాబు, పట్టం లీలాకృష్ణ, అడిగోపుల రాంబాబు, దరిశి భాస్కరరావు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-చీరాల

శ్రీశ్రీశ్రీ రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో వాడరేవు ఆశ్రమం ఆవరణలో ఆదివారం ఉచిత షుగరు వైద్యశిబిరం నిర్వహించారు. 746 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న 746 మందికి నెల రోజులకు సరిపడు మందులు ఉచితంగా అందజేశారు. శిబిరానికి హాజరైన షుగరు బాధితులకు అల్పాహారం, తాగునీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేసినట్లు ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. మందులపైనే ఆధార పడకుండా ఆహార అలవాట్లు, రోజువారి జీవన విధానం మార్చుకోవాలని డాక్టర్లు సూచించారు. నడక అలవాటు చేసుకోలని చెప్పారు. తేలికపాటి ఆహారం తీసుకోవాలని అన్నారు. మానసిక ఆందోళన తగ్గించుకునే విధంగా జీవన విధానం మార్చుకోవడం, ద్వారా షుగరును నియంత్రణలో ఉంచుకోవచ్చని సూచించారు. క్యాంపులో డాక్టర్ ఎం రాజరాజేశ్వరి, డాక్టర్ కమలారాజేశ్వరి, డాక్టర్ లలిత్‌ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ సుధాకర్ యాదవ్ వైద్యపరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు కె కష్ణారావు, కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, కె బసవరావు, ఎ సురేష్, మిత్ర ల్యాబ్ వలి, దుర్గగుడి శీను, గోపాల్, వాడరేవు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నరసింహారావు, విద్యార్థులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థులు రోగులకు ఆహారం, తాగునీటి వసతుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మద్యం బాటిళ్లు పట్టివేత

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలో ఆదివారం గ్రామానికి చెందిన రసూల్ అనే వ్యక్తి, తన షాపులో అక్రమంగా మద్యం అమ్ముతున్నాడనె సమాచారం మేరకు ఎస్ఐ ఎం.వి శివకుమార్ తన సిబ్బందితో రైడ్ చేసి 20 సీసాల అక్రమ మద్యం బాటిళ్లని స్వాధీనం పరుచుకున్నారు. రసూల్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా మండలంలో నుంచి ప్రతి గ్రామంలో కూడా చిన్నచిన్న షాపులలో ఎలాంటి లైసెన్సులు లేకుండానే అధికార పార్టీ నాయకుల అండదండలతో మద్యాన్ని అమ్ముతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాలలోని మహిళలు వాపోతున్నారు.

పర్యాటకులకు అల్పాహారం ఏర్పాటు

ప్రజాశక్తి-బాపట్ల

కార్తీక పౌర్ణమి సముద్ర స్నానాలకు సూర్యలంకకు విచ్చేసే పర్యాటకులకు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేసినట్లు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు వేగేసిన నరేంద్రవర్మ ఆదివారం తెలిపారు. సూర్యలంక సముద్ర స్నానానికి విచ్చేసే పర్యాటకులకు అల్పాహారం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. బాపట్ల సూర్యలంక మార్గంలో మార్గంలో భారీఎత్తున స్వాగతం పలుకుతూ పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పర్యటనకులను ఆకర్షించే విధంగా నరేంద్రవర్మ చిత్రంతో కూడిన భారీ బెలూన్లు ఏర్పాటు చేశారు.

క్రమశిక్షణకు మారుపేరు ఎన్‌సిసి విద్యార్థులు

ప్రజాశక్తి-బాపట్ల

జాతీయ సేవా పథకం ఎన్‌సిసి క్యాడెట్లు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తారని ఏఆర్‌డిఎస్ పిడి ఏడుకొండలరెడ్డి అన్నారు. ఆదివారం ఎన్‌సిసి డే సందర్భంగా బాపట్ల మున్సిపల్ హైస్కూల్ పిడి కత్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సిసి విద్యార్థులు భవిష్యత్తును ప్రకాశవంతంగా తీర్చిదిద్దుకోగలరని అన్నారు. సమాజం కుటుంబ వ్యవస్థ పట్ల ఎన్‌సిసి విద్యార్థులు పూర్తిస్థాయి అవగాహన కలిగి నవసమాజ నిర్మాణానికి పాటుపడతారన్నారు. ఎన్‌సిసి డే సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్న ఎన్‌సిసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత రైల్వే ఉద్యోగి కందుల సీతారాం, ప్రముఖ కరాటే మాస్టర్ ఎర్రా నాగేశ్వరరావు, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్ టెస్ట్ విజయవంతం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

8వ తరగతి విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్స్ గ్రాండ్ టెస్ట్‌ను ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ఏపి స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ తరపున నిర్వహించారు. దీనిలో భాగంగా బాపట్ల జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో గ్రాండ్ టెస్ట్ నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ఏపి స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ బాపట్ల జిల్లా జనరల్ సెక్రెటరీ సురేష్, బాపట్ల అసెంబ్లీ పరిధిలో ఎంవి రాజుపాలెం, కర్లపాలెం మండలంలో జరిగిన మోడల్ టెస్ట్‌ను పర్యవేక్షించారు.

బధిర పాఠశాలలో భోజన సదుపాయం

ప్రజాశక్తి-అద్దంకి

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సింగరకొండ రోడ్డులో చైతన్య బధిరుల పాఠశాలలో కె దస్తగిరి సౌజన్యంతో ఆదివారం బాల బాలికలకు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్కూలు నిర్వాహకులు పెద్దనేని సురేంద్ర అధ్యక్షత వహించారు. బాలబాలకులకు సీజనల్ వైరల్ ఫీవర్, జలుబు దగ్గు రాకుండా కావూరి రఘుచంద్ స్కూల్లో బాలబాలికలకు హెూమియో పిల్స్ అందజేశారు. స్కూలు ఆవరణలో విద్యార్థులచే సపోటా, ఆపిల్ తదితర మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ పుట్టుకతో మూగ చెవుడుతో జన్మించిన ఈ చిన్నారులకు అన్ని విధాలా తోడ్పాటు అందించాల్సిన బాధ్యత మన మీద ఉందని అంటూ స్కూలు నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. బాపట్ల జిల్లా కార్యదర్శి తంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మేధాశక్తి కార్యక్రమం ద్వారా బాలబాలికలకు చదువు పట్ల ఏకాగ్రత, సమాజం పట్ల అవగాహన కల్పించి వారి భవిష్యత్తుకు సరైన అవగాహన కల్పించటమే జన విజ్ఞాన వేదిక లక్ష్యమని శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పూనూరు ఆరోగ్యం శ్రీకాంత్, పెద్దనేని రమేష్, శివ నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగం

ప్రజాశక్తి-అమర్తలూరు (చెరుకుపల్లి)

అమర్తలూరు మండల పరిధిలోని ప్యాపర్రు, బోడపాడు గ్రామాలలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో భాగంగా ఆదివారం పంట కోత ప్రయోగం నిర్వహించారు. కార్యక్రమంలో మండల గణాంక అధికారి ఆర్ కొండలరావు, ఏఈఓ శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-వేటపాలెం

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడే సంఘం ఏపీటీఎఫ్ అని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్‌లో ఏపిటిఎఫ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి పిడి సోషలిజం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం వేటపాలెం మండల ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గ ఎంపిక జరిగింది. ఏపీటీఎఫ్ మండల అధ్యక్షురాలుగా కొల్లి సరళ దేవి, ప్రధాన కార్యదర్శిగా బొగ్గుల శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు సరళాదేవి, శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట జూనియర్ సివిల్ జడ్జి రెడ్డిపోగు ఆశీర్వాదం పాల్, ఉమ్మడి దక్షిణామూర్తి, భద్రయ్య, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం ప్రారంభం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలు బస్టాండ్ సెంటర్లో మరుగుదొడ్లు లేక ప్రజలు అవస్థలు పడుతున్న దృష్ట్యా స్థానిక భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఎన్నో ఏళ్లుగా బస్టాండ్ సెంటర్లో మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు తీవ్ర అవస్థలకు గురయ్యారు. సమస్యను గుర్తించిన భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు సమస్యలు పరిష్కరించేందుకు ముందుకురావడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్‌మయి అన్నారు. ఇప్పటికే గ్రామంలో బీఎఫ్ఏ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, దీనిలో భాగంగానే శనివారం గ్రామ ప్రధాన రహదారుల వెంట సుమారు 200 మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించేందుకు శ్రీకారం చుట్టారని ఆమె కొనియాడారు. ముఖ్యంగా గ్రామపంచాయతీలో ప్రజల సౌకర్యార్థం మార్చురీ బాక్సులు కూడా బిఎఫ్ సభ్యులు అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. అదేవిధంగా గతంలో భట్టిప్రోలులో ఉన్న మానేపల్లి పోరంబోకు చెరువును చుట్టుపక్కల కట్టలు బరపరిచి ప్రజలకు వాకి ట్రాక్ నిర్మించేందుకు సిద్ధపడగా కొన్ని కారణాల వలన ఆ పనులు నిలిచిపోయాయని, దానిని కూడా ఉన్న సమస్యను పరిష్కరించి అభివద్ధికి శ్రీకారం చుడతామని బిఎఫ్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బూర్లే రాంప్రసాద్, అసోసియేషన్ సభ్యులు కొన్ని పార్టీ సత్యనారాయణ, పసుపులేటి శివరాంప్రసాద్, బొలిశెట్టి శ్రీనివాసరావు, భరతుల శ్రీధర్, ఎంపీ వెంకట్రావు, చెన్నయ్య, బాలాజీ, అరుణ శాస్త్రి తదితరులు ఉన్నారు.

గాజాపై యుద్ధానికి స్వస్తి పలకాలి

ఆవాజ్ జిల్లా నాయకులు సయ్యద్ హనీఫ్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

గాజాపై యుద్ధానికి స్వస్తి పలకాలని, స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు చేయాలని ఆవాజ్ జిల్లా నాయకులు సయ్యద్ హనీఫ్ డిమాండ్ చేశారు. గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండకు వ్యతిరేకంగా మండలంలోని పేర్నమిట్ట శివారు పీర్లమాన్యం లో ఆదివారం నిరసన సభ, శాంతి ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద చర్యల్లో భాగంగా ప్రపంచంలో అశాంతిని రెచ్చగొట్టి తమ ఆధిపత్యాన్ని కొనసాగించడం కోసం ఇటువంటి యుద్ధాలని ప్రేరేపిస్తోందన్నారు. రెండో వైపు తన ఆయుధాలు అమ్ముకుంటూ వ్యాపారం చేస్తూ ఉన్న పరిస్థితిని అందరూ గమనించాలని కోరారు. ఆయిల్ నిక్షేపాలపై తమ ఆధిపత్యాన్ని కొనసాగించే దాంట్లో భాగంగా ఇజ్రాయిల్‌ను స్థావరంగా ఏర్పాటు చేసుకొని దాంట్లో భాగంగా పాలస్తీనా జాతిని పూర్తిగా నిర్మూలించాలనుకోవడం దుర్మార్గమైన చర్యని అన్నారు. మహిళలు, చిన్నపిల్లలు, వద్ధులు, ప్రజలు నివసిస్తున్నటువంటి భవనాలు, హాస్పిటళ్లు, విద్యాలయాల మీద నిర్లజ్జగా బాంబులు వేసి ప్రజల్ని చంపి భయభ్రాంతులకు గురి చేయటం దారుణమన్నారు. ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, మేధావులు పాలస్తీనాకి సంఘీభావం తెలపాలని కోరారు. కార్యక్రమానికి సయ్యద్ హుస్సేన్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ యాసిన్, సిఐటియు జిల్లా నాయకులు బంకా సుబ్బారావు, నాయకులు కె.కష్ణారెడ్డి, స్థానిక వాసులు ఎస్‌కె కాలేషా, ఖాజావలి, కాలేషా, ఖయ్యూం, రసూల్, బాషా పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగమే బలం

జేసీ కె.శ్రీనివాసులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగమే ప్రధాన బలమని సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక హెచ్‌సిఎం కాలేజీ, అంబేద్కర్ భవన్ రోడ్డులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ఆయన ఆదివారం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమాలలో ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు, ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు, తహసీల్దార్ పి.మురళి, దళిత సంఘాల నాయకులు నీలం నాగేంద్రరావు, చప్పిడి వెంగళరావు, బిల్లా చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల ఉద్యోగులతో జెసి రాజ్యాంగ పీఠిక పఠనం చేయించి, రాజ్యాంగానికి బద్ధులమవుతామని ప్రమాణం చేయించారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జేసీ

రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేయాలి

రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజల కోసం పని చేయాలని, విద్యార్థులు, యువత బాధ్యత కలిగిన వారీగా సమాజంలో ప్రముఖ పాత్ర వహించాలని, మహిళల భాగస్వామ్యం అన్ని రంగాల్లో పెరగటానికి రాజ్యాంగం కారణమని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్ నాయక్ అన్నారు. జిజిహెచ్ గ్యాలరీ-1లో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి సిఎస్‌ఆర్‌ఎంఒ డాక్టర్ బి.తిరుమలరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బాలాజీనాయక్, డాక్టర్ అచ్చెంనాయుడు, ఉద్యోగ ప్రతినిధులు ప్రసాద్, రాజు, సుబ్బారావు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం

బాపట్ల జిల్లా : భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 74 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బాపట్ల డీఎస్పీ టి.వెంకటేశులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసులు, వేల్ఫేర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్ నాయక్, అడ్మిన్ ఆర్.ఐ ఎల్.మన్మధరావు, హెూమ్ గార్డ్స్ ఆర్.ఐ ఎల్. గోపీనాథ్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చలో ఢిల్లీకి తరలిరావాలి

ఉత్సాహంగా కెవిపిఎస్ సంతకాల సేకరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సంతకాలు సేకరిస్తున్న కెవిపిఎస్ నాయకులు

దళిత హక్కులు, సామాజిక న్యాయ సాధనకు డిసెంబర్ 4న చలో ఢిల్లీకి వేలాదిగా దళిత, గిరిజన, రైతు, వ్యవసాయ కార్మికులు, ఉద్యోగ, కార్మికులు తరలి రావాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) నాయకులు కోరారు. ఒంగోలులో కబడ్డీ పాలెం, క్లోపేట, ఏబిఎం జూనియర్ కళాశాల గ్రౌండ్ సెంటర్స్‌లో రాష్ట్రపతికి సమర్పించే మెమోరాండంపై, బహిరంగ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఒంగోలు నగర కమిటీ చేపట్టింది. సంతకాల సేకరణ కార్యక్రమానికి వచ్చిన యువతీ, యువకులు, స్థానిక పెద్దలు, మహిళలతో అత్తంటి శ్రీనివాసరావు సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్, రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు, ఉద్యోగులు యువకులు, మహిళలు పాల్గొన్నారు.

మున్సిపల్ టీచర్ల ప్రమోషన్ షెడ్యూల్ ప్రకటించాలి

యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎన్ ప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో యుటిఎఫ్ ఒంగోలు నగర శాఖ కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎన్ ప్రసాద్ మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.

మాట్లాడుతున్న ప్రసాద్

పలు తీర్మానాలు ఆమోదం

- మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రమోషన్ షెడ్యూల్ ను ప్రకటించాలి. రిక్వెస్ట్ బదిలీలు ఆమోదించాలి.
- అప్‌గ్రేడ్ అయిన బాలాజీ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూలుకు హెచ్‌ఎం పోస్టుతో సహా స్కూల్ అసిస్టెంట్ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలి.
- ఉపాధ్యాయులపై అధికారుల కక్ష సాధింపు చర్యలు మానుకోవాలనే తీర్మానాలు ఆమోదించారు.

యుటిఎఫ్ నగర కమిటీ ఎన్నిక

తరువాత కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా చావలి వెంకట రమణయ్య, అధ్యక్షురాలిగా సిహెచ్‌డి జ్యోత్స్న దేవి, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షురాలుగా ఏ సుధారాణి, సహాధ్యక్షులుగా ఎస్.భాస్కర్, కోశాధికారి గా ఎస్‌కె రసూల్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా ఎన్ స్టాలిన్, బి సుబ్బారెడ్డి, ఎన్ ఏడుకొండలు ఎల్. శ్రీనివాసులు, జీనత్ పర్వీన్, పి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా చిట్టెం శ్రీనివాసరావు, ఎన్ శ్రీనివాసులు, ఎం.బాలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

హైదరీ క్లబ్ ఎన్నికల్లో

'ప్రోగ్రెసివ్ ఫ్రంట్' ఘన విజయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విజయచిహ్నం చూపిస్తున్న విజేతలు

ఒంగోలు నగరంలోని హైదరీ క్లబ్‌కు జరిగిన ఎన్నికలలో ప్రోగ్రెసివ్ ఫ్రంట్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఎన్నికలలో 7 స్థానాలకు 6 పదవులను ప్రోగ్రెసివ్ ఫ్రంట్ అభ్యర్థులు గెల్చుకున్నారు. సెక్రటరీ పదవిని యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థి డాక్టర్ గుండవరపు రాఘవ విజయం సాధించారు. ఈ ఎన్నికలలో ప్రోగ్రెసివ్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థులు పోటీపడ్డారు. ఎన్నికల అధికారిగా జడ్పీ సిఇఒ బి.జాలిరెడ్డి వ్యవహరించారు. హైదరీ క్లబ్‌లో మొత్తం 420 ఓట్లు ఉండగా 373 ఓట్లు పోలయ్యాయి. ఉపాధ్యక్షులుగా ఎన్.చంద్రమోహన్ రెడ్డి(ప్రోగ్రెసివ్ ఫ్రంట్) 110 ఓట్ల తేడాతో నల్లు వెంకట సురేష్(యునైటెడ్ ఫ్రంట్) గెలుపొందారు. కార్యదర్శిగా డాక్టర్ గుండవరపు రాఘవ(యునైటెడ్ ఫ్రంట్) 28 ఓట్ల తేడాతో మండవ సుబ్బారావు(ప్రోగ్రెసివ్ ఫ్రంట్)పై విజయం సాధించారు. సంయుక్త కార్యదర్శిగా ఈదుపల్లి గురునాధరావు (ప్రోగ్రెసివ్ ఫ్రంట్) 15 ఓట్ల తేడాతో పోగుల మురళీధర్(యునైటెడ్ ఫ్రంట్)పై గెలుపొందారు. కోశాధికారిగా జివి ఆంజనేయులు(ప్రోగ్రెసివ్ ఫ్రంట్) 82 ఓట్ల తేడాతో యలవర్తి త్రిశంకరరావు(విజయం సాధించారు. కార్యవర్గ సభ్యులుగా ప్రోగ్రెసివ్ ఫ్రంట్ అభ్యర్థులు మహ్మద్ సుల్తాన్ బేగ్ 212 ఓట్లు, మద్దాళి శ్రీధర్ 178 ఓట్లు, కొణిజేటి వెంకట సుబ్బయ్య 168 ఓట్లు సాధించి గెలుపును అందుకున్నాయి. హైదరీ క్లబ్ ఎన్నికలలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు, మంత్రి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మేదరమెట్ల శంకరారెడ్డి తదితరులు ఓటు వినియోగించు కున్నారు. కార్యక్రమాన్ని బి.అశోక్ రెడ్డి పర్యవేక్షించారు.

రైతాంగ సంక్షేమమే ధ్యేయం

- తగిన చేయూతనందిస్తున్నాం.. - వ్యవసాయ, వాణిజ్య మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి రమేష్‌బాబు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఉన్న రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా.. వారికి వ్యవసాయపరంగా, వాణిజ్యపరంగా అండగా ఉంటూ తగిన చేయూతనిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ, వాణిజ్య మరియు మార్కెటింగ్ శాఖ అధికారి కె.రమేష్‌బాబు చెప్పారు. రైతుల కోసం ఉన్న సంక్షేమ పథకాలు, వారి కోసం జిల్లా శాఖ ద్వారా చేపట్టిన పనుల గురించి రమేష్‌బాబు 'ప్రజాశక్తి'తో ముఖాముఖిలో వివరించారు.

జిల్లాలో బాపట్ల, చీరాల, అద్దంకి, పర్చూరు, సంతమాగులూరు, వేమూరు, రేపల్లె, కూచినపూడిలో వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. జిల్లాలో ఉన్న చెక్‌పోస్టులు, ట్రేడ్ లైసెన్సుల ద్వారా జిల్లా మార్కెటింగ్ శాఖకు ప్రధానంగా ఆదాయం సమకూరుతోంది. జిల్లాలో 28 చెక్‌పోస్టులు ఉండగా వాటి ద్వారా ఏటా రూ.7 కోట్ల మేర ఆదాయం వస్తోంది. ఈ ఏడాది రూ.28 కోట్లా 85 లక్షల మార్కెట్ ఫీజు వసూలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు రూ.15 కోట్ల మేర ఫీజు వసూళ్ల జరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రూ.28 కోట్ల లక్ష్యాన్ని చేరుకుంటాం.

జిల్లాలోని ఎనిమిది వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో 66 వేల మెట్రిక్ టన్నుల కెపాసిటీ ఉన్న 66 గోదాములు ఉన్నాయి. 5 వేల మెట్రిక్ టన్నుల కెపాసిటీ ఉన్న గోదాములు జిల్లాలో ఉన్నాయి.రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను ఆరబెట్టుకునేందు కోసం 20 ఓపెన్ ప్లాట్‌ఫారాలు అందుబాటులో ఉన్నాయి. రైతులు తమ ధాన్యాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాముల్లో ఆరు నెలల పాటు నామమాత్రపు రుసుం చెల్లింపులతో నిల్వ ఉంచుకునే అవకాశం ఉంది. తమ వ్యవసాయ ఉత్పత్తులను గోదాముల్లో ఉంచుకొని తగిన మద్దతు ధర పలికినప్పుడు అమ్ముకునే వెసులుబాటును మార్కెట్ కమిటీలు కల్పిస్తున్నాయి. జిల్లాలో ఉన్న రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు కావలసిన చేయూతను అందిస్తున్నారు.

జిల్లాలో నూతనంగా గోదాముల నిర్మాణం కోసం ప్రతిపాదనలు ఉన్నాయి. ప్రస్తుతం జిల్లాలో ఉన్న గోదాములకు మరమ్మతులు జరిపేందుకు రూ.5 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు రూపొందించి టెండర్లు పిలవడం జరిగింది. త్వరలోనే అన్ని గోదాముల మరమ్మతులు పూర్తి చేస్తారు. జిల్లాలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పరిధిలో రైతుల కోసం నూతన గోదాముల నిర్మాణాలు జరుగుతున్నాయి. తొలి విడతగా 46 గోదాములను ప్రభుత్వం మంజూరు చేసింది. 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఒక్కొక్క గోదాము రూ.40 లక్షల నిధులతో నిర్మిస్తున్నారు. అందులో ఇప్పటివరకు 18 గోదాముల నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగిలిన గోదాముల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయి. రెండో విడతలో 103 గోదాములు జిల్లాకు మంజూరయ్యాయి. తాజాగా మంజూరైన గోదాములకు స్థలాలను గుర్తిస్తు న్నారు. గోదాముల నిర్మించడానికి అవసరమైన భూమిని మార్కెటింగ్ శాఖకు కేటాయిస్తూ ఉత్తర్వులు రానున్నాయి. ఈ గోదాముల నిర్మాణాలు జిల్లా మార్కెటింగ్ శాఖ ఇంజనీరింగ్ పర్యవేక్షణలో జరుగుతున్నాయి.